# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, మే 19 , 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## స్మృతి ఇరానీపై ప్రియాంక సంచలన వ్యాఖ్యలు..



కేంద్రమంత్రి, బీజేపీ అమేథీ లోక్‌సభ స్థానం అభ్యర్థి స్మృతి ఇరానీని టార్గెట్ చేసుకొని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్లలో ఆమె అమేథీ అభివృద్ధి గురించి ఎప్పుడూ ఆలోచించలేదని, అసలు ఈ ప్రాంతాన్ని బీజేపీ ఏమాత్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ఈ ఐదేళ్ల కాలంలో అమేథీ ఎన్నో కష్టాలను ఎదుర్కొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సీటు నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కిషోరి లాల్ శర్మకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ఆమె ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. "గత ఐదేళ్లలో అమేథీ ఎన్నో కష్టాలను చవిచూసింది. ఈ ప్రాంతం చాలా నష్టపోయింది. స్మృతి ఇరాని, బీజేపీ వాళ్లు అమేథీ అభివృద్ధి గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. వాళ్లు మిమ్మల్ని తప్పుదారి పట్టించడం వల్లే గత ఎన్నికల్లో (2019) రాహుల్ - మిగతా 2వ పేజీలో

# బాధ్యులపై క్రిమినల్ చర్యలు

### మేడిగడ్డ పునరుద్ధరణ బాధ్యత నిర్మాణ సంస్థదే
### మంత్రి ఉత్తమ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
### ఎన్డీఎస్ఏ నివేదికపై సుదీర్ఘ చర్చ
### వచ్చే వారంలో ప్రాజెక్టు వద్దకు సీఎం





**హైదరాబాద్:** 'మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనలో పునరుద్ధరణ పనులను నిర్మాణ సంస్థే చేయాల్సి ఉండగా ఎందుకు చేయడం లేదు? పని పూర్తి కాకుండానే సర్టిఫికెట్ ఇచ్చిన ఇంజినీర్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 'పని పూర్తయితే, నిర్మాణ సంస్థ గడువు పొడిగించాలని ఎందుకు కోరింది? నీటిపారుదల శాఖ ఎందుకు పొడిగించింది? నిర్మాణ సంస్థపైన, బాధ్యులైన ఇంజినీర్లపైన ఎందుకు చర్యలు తీసుకోలేదు? మొత్తం రికార్డులన్నీ పరిగణనలోకి తీసుకొని నిర్మాణ సంస్థతోనే పని చేయించాలి' అని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి రాక శనివారం మంత్రివర్గ సమావేశం వాయిదా పడగా... మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ(ఎన్డీఎస్ఏ) ఇచ్చిన మధ్యంతర నివేదిక, వర్షాకాలంలోగా చేయాలని సూచించిన పనుల గురించి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.. ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఆ సమయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం... ఎన్డీఎస్ఏ నివేదికలో ఉన్న ముఖ్యమైన అంశాలు, సిఫార్సులన్నింటినీ ఉత్తమ్ వివరించారు. '2019లోనే బ్యారేజీలకు ప్రమాదం ఉన్నట్లు తేలింది. మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలు చేపట్టినా ప్రాజెక్టుకు ముప్పు ఉండదని తోసిపుచ్చలేం' అని ఎన్డీఎస్ఏ తన నివేదికలో స్పష్టం చేసిందని ఉత్తమ్ వివరించారు. మరో నెల రోజుల్లో వర్షాకాలం ప్రారంభమవుతున్నందున ఈలోగా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించాల్సి ఉంటుందని సీఎం అన్నారు. రిపేర్లు చేయాలా.. ప్రత్యామ్నాయాలు ఏమైనా ఉన్నాయా.. మరింత నష్టం జరగకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలనే విషయాలపై ఇరిగేషన్ అధికారులతో కలిసి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. 'ఎన్డీఎస్ఏ చెప్పిన విధంగా ముందుకు వెళ్లాలి. ఏజెన్సీతో పనులు చేయించాలి. వచ్చే వారం నేను మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకు వెళ్తా. అక్కడి పంపు హౌస్‌లను పరిశీలిస్తా' అని ముఖ్యమంత్రి చెప్పారు. ఎన్డీఎస్ఏ సూచన మేరకు మూడు బ్యారేజీలకు జియోటెక్నికల్, జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్స్ చేయించాల్సి ఉందని మంత్రి ఉత్తమ్ వివరించారు. ఆ సూచనలను పరిగణనలోకి తీసుకొని ప్రముఖ సంస్థలతోనే ఇన్వెస్టిగేషన్ చేయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అవసరమైతే రెండు, మూడు సంస్థలను ఎంపిక చేసి చేయించాలని సూచించారు. సి.డబ్ల్యు.పి.ఆర్.ఎస్., ఎన్.జి.ఆర్.ఐ. తదితర సంస్థలతో చేయించాలని నిపుణుల కమిటీ సూచించినట్లు మంత్రి.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**రికార్డులన్నీ కమిషన్‌కు అప్పగించండి..**

2019లోనే బ్యారేజీకి నష్టం వాటిల్లితే మళ్లీ పూర్తి స్థాయిలో నీటిని ఎలా పెట్టారనే అంశంపైన, డిజైన్ సరిగా లేదని, షూటింగ్ వెలాసిటీ.. డిజైన్ కంటే ఎక్కువ వచ్చిందని వివిధ ఏజెన్సీలు పేర్కొనడంపైన కూడా చర్చించినట్లు తెలిసింది. దీనిపై అప్పటి సీడీవో ఇంజినీర్లతో చర్చించానని, డిజైన్ సరిగా ఉన్నా, దానికి తగ్గట్లుగా నిర్మాణం జరగలేదని జవాబిచ్చారని మంత్రి ఉత్తమ్... సీఎం రేవంత్‌కు చెప్పినట్లు సమాచారం. డిజైన్, ఎగ్జిక్యూషన్, ఆపరేషన్ అండ్ మెయిం టెనెన్స్, క్వాలిటీ కంట్రోల్ ఇలా అన్నింటిలో వైఫల్యం చెందినట్లు స్పష్టంగా కనిపిస్తోందని, ఈ అంశాలకు సంబంధించిన రికార్డులన్నింటినీ జ్యుడిషియల్ కమిషన్‌కు అప్పగించాలని సీఎం సూచించినట్లు సమాచారం. 'పని పూర్తయినట్లు సర్టిఫికెట్ ఇచ్చారు.. తర్వాత పెండింగ్‌లో ఉన్న పనిని పూర్తి చేయడానికి ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైం(ఈవోటీ) ఇచ్చారు... ఫైనల్ బిల్లు కాలేదు... అంటే ఇచ్చిన సర్టిఫికెట్‌కు విలువ లేదనే కదా! దానిని ఎందుకు రద్దు చేయలేదు' అని కూడా ముఖ్యమంత్రి అడిగినట్లు తెలిసింది. 'ఇందులో బ్యారేజీ ఇంజినీర్లు, నిర్మాణ సంస్థ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. వారిపైన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే క్రిమినల్ చర్యలకు కూడా వెనుకాడ వద్దు' అని సీఎం రేవంత్ స్పష్టం చేసినట్లు సమాచారం.

## మంత్రి మండలి సమావేశం వాయిదా

**మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సీఎం, మంత్రుల నిరీక్షణ**
**ఈసీ నుంచి లభించని అనుమతి**

**హైదరాబాద్:** తెలంగాణ సచివాలయంలో శనివారం జరగాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు సమావేశంలో పాల్గొనేందుకు సచివాలయానికి వచ్చి మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఎదురు చూసినా కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) నుంచి అనుమతి రాలేదు. దీంతో రాత్రి 7 గంటలకు సమావేశం వాయిదా వేసి ఇళ్లకు వెళ్లిపోయారు. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలు, జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల నిర్వహణ, రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతుండగా.. పునర్విభజన చట్టంలో ఇప్పటివరకు ఏపీ, తెలంగాణల మధ్య పెండింగ్‌లో ఉన్న అంశాలను మంత్రిమండలి భేటీలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు ఎజెండాను కూడా తయారు చేశారు. అటు సార్వత్రిక ఎన్నికల కోడ్, వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో మంత్రిమండలి సమావేశానికి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈసీని అభ్యర్థించింది. ఈసీ నుంచి తప్పక అనుమతి వస్తుందనే నమ్మకంతో 2లో

**ఇంజినీరింగ్‌లో తొలి మూడు ర్యాంకర్లు**



జ్యోతిరాదిత్య | హర్ష | రుషిశేఖర్ శుక్లా

**అగ్రికల్చర్‌లో తొలి మూడు ర్యాంకర్లు**



ప్రణీత | రాధాకృష్ణ | శ్రీవర్షిణి

## ఎప్‌సెట్ ఇంజినీరింగ్‌లో 74.98% ఉత్తీర్ణత
## అగ్రికల్చర్-ఫార్మసీలో 89.66%..

### ఏపీకి చెందిన జ్యోతిరాదిత్య, ప్రణీతలకు తొలి ర్యాంకులు

**హైదరాబాద్:** టీఎస్ ఎప్‌సెట్-2024 ఇంజినీరింగ్ విభాగంలో 74.98 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అగ్రికల్చర్ విభాగంలో 89.66 శాతం మంది అర్హత సాధించారు. ఇంజినీరింగ్ మొదటి పది ర్యాంకుల్లో తొమ్మిది, అగ్రికల్చర్ విభాగంలో మొదటి పదిలో ఏడు ర్యాంకులను బాలురు సొంతం చేసుకున్నారు.రెండు విభాగాల్లో తొలి ర్యాంకును ఏపీ విద్యార్థులే దక్కించుకున్నారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగాల ర్యాంకులను శనివారం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి కట్టా నర్సింహారెడ్డి, కన్వీనర్ డీన్‌కుమార్, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు విడుదలచేశారు. ఎప్‌సెట్ కో కన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి, పరీక్ష సమన్వయకర్తలు ఎస్.తారాక ల్యాణి, ఎన్.దర్గాకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ రంగంలో తొలి మెగాఫుడ్ పార్క్

### ఖమ్మం జిల్లా బుగ్గపాడులో నిర్మాణం..
### వచ్చే నెలలో ప్రారంభం
### 26 ఎకరాల్లో పరిశ్రమలకు స్థలాల కేటాయింపు
### భారీగా రాయితీలు, ప్రోత్సాహకాలు
### 25 వేల మందికి ఉపాధి అవకాశాలు
### ఫుడ్ పార్క్‌లోని కోల్డ్ స్టోరేజీ

**హైదరాబాద్:** దాదాపు 200 ఎకరాల విస్తీర్ణం.. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు.. అత్యుత్తమ ఆహారశుద్ధి వనరులు.. రైతులు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ఎగుమతిదారుల కార్యకలాపాలకు వేదిక... 25 వేల మందికి ఉపాధి అవకాశాలు.. రాయితీలు, ప్రోత్సాహకాలు.. ఇలా ఎన్నో ప్రత్యేకతలతో రాష్ట్రంలోనే అతి పెద్దదైన మెగా ఫుడ్ పార్క్ ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడులో ప్రారంభానికి సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వచ్చే నెలలో దీన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ పార్క్ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.

**ఆహారశుద్ధి రంగంలో..:** ఆహారశుద్ధి రంగంలో తెలంగాణ ఇప్పుడిప్పుడే పురోగమిస్తోంది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందినా.. ఇప్పటివరకు ఒక్క ఫుడ్ పార్క్ కూడా ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలో బుగ్గపాడులో ప్రభుత్వ రంగంలో అదిపెద్ద మెగా ఫుడ్‌పార్క్ ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించింది. ఇందుకోసం దాదాపు 200 ఎకరాలు సేకరించింది. 2016లో నవంబరు - మిగతా 2వ పేజీలో

# మాదంటే మాదే!

### జీడిమెట్లలో 1.29 ఎకరాల స్థలంపై ఘర్షణ.. ఉద్రిక్తత
### తమదేనన్న మాజీ మంత్రి మల్లారెడ్డి
### 15 మంది కలిసి కొన్నామంటున్న అవతలి వర్గీయులు
### పరస్పర ఫిర్యాదులతో మల్లారెడ్డి, ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి సహా పలువురిపై కేసులు
### వివాదాస్పద స్థలంలో కంచెను తొలగిస్తున్న మల్లారెడ్డి అనుచరులు




**హైదరాబాద్ - పేట్‌బషీరాబాద్:** భూవివాదంలో ఇరువర్గాల మధ్య తలెత్తిన ఘర్షణ పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తతకు దారితీసింది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర కూడలి సమీపంలో జీడిమెట్ల సర్వే నంబరు 82లో ఎకరా 29 గుంటలు, సర్వే నంబరు 83లో 3 వేల గజాల స్థలాన్ని 2011లో కొన్నట్లు మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన కుమారుడు భద్రారెడ్డి, అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి చెబుతున్నారు. అప్పటినుంచి ఈ స్థలం వీరి అధీనంలోనే ఉంది. అందులో షెడ్లు వేసి అద్దెకు ఇచ్చారు. జీహెచ్‌ఎంసీకి పన్నులు సైతం చెల్లిస్తున్నారు. సర్వే నంబరు 82లోని ఎకరా 29 గుంటల స్థలం తాము కొనుగోలు చేశామంటూ శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి తన అనుచరులతో కలసి శుక్రవారం రాత్రి అక్కడకు వెళ్లి సీసీ కెమెరాలు, షెడ్లను తొలగించి.. స్థలం చుట్టూ రేకులతో కంచె ఏర్పాటు చేయించారు. విషయం తెలుసుకున్న మల్లారెడ్డి, భద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు శనివారం ఉదయం తొలుత పేట్‌బషీరాబాద్ ఠాణాకు వెళ్లారు. సీఐ, ఎస్ఐలు అందుబాటులో లేకపోవటంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆ భూమి తమదంటే తమదంటూ ఇరువర్గాలు వాగ్వాదం చేసుకున్నాయి. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ స్థలంలో కొత్తగా చేపట్టిన రేకుల కంచెను మల్లారెడ్డి అనుచరులు తొలగించడంతో గొడవ పెరిగింది. పేట్‌బషీరాబాద్ ఏసీపీ కె.రాములు, - మిగతా 2వ పేజీలో

## ముందస్తు వానాకాలం

### మే రెండో వారం నుంచే వర్షాలు
### మరో ఏడు రోజులు కురిసే అవకాశం
### రుతుపవనాల రాకకు సానుకూలత
### కుండపోతతో హైదరాబాద్ వాసుల అవస్థలు



**హైదరాబాద్:** రాష్ట్రంలో జూన్ 5వ తేదీ తరువాత తెరిపినిచ్చే వేసవి ఎండలు ఈ ఏడాది ముందస్తు వానలతో మే నెలలోనే చల్లబడ్డాయి. శనివారం సాయంత్రం కూడా హైదరాబాద్ - మిగతా 2వ పేజీలో




## అపార్టుమెంట్ల పేరుతో మోసం..

### తక్కువ ధరకే ఫ్లాట్లు అంటూ ప్రచారం
### ప్రీ లాంచ్ ఆఫర్ కింద 60 కోట్లు వసూలు
### పోలీసులను ఆశ్రయించిన బాధితులు
### భారతి బిల్డర్స్ ఛైర్మన్, ఎండీ, సీఈవో అరెస్టు
### పోలీసులకు బాధితుల ఫిర్యాదు
### భారతి బిల్డర్స్ ప్రతినిధుల అరెస్టు

**హైదరాబాద్ సిటీ, మే 18:** అతితక్కువ ధరకే ఫ్లాట్లు ఇస్తామంటూ భారతి బిల్డర్స్ యజమానులు ఘరానా మోసానికి పాల్పడ్డారు. వందల మంది నుంచి రూ.60 కోట్ల డబ్బు వసూలు చేసి.. బిల్డింగ్ కడతామన్న స్థలాన్నే అమ్మేశారు. బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో భారతి బిల్డర్స్ ఛైర్మన్, ఎండీ, సీఈవోను సైబరాబాద్ ఈవోడబ్ల్యూ (ఆర్థిక నేరాల విభాగం) పోలీసులు అరెస్టు చేశారు. ఈవోడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. దూపాటి నాగరాజు ఛైర్మన్‌గా, ముల్పూరి శివరామకృష్ణ ఎండీగా, తొడ్డాకుల నరసింహారావు సీఈవోగా 2021లో భారతి బిల్డర్స్ పేరుతో మాదాపూర్‌లో ఒక కన్‌స్ట్రక్షన్ కంపెనీని ప్రారంభించారు. కొంపల్లిలో 6 ఎకరాల 23 గుంటల భూమిని సేకరించారు. అక్కడ భారతి లేక్ వ్యూ పేరుతో రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు కట్టాలని నిర్ణయించారు. ముందుగా ఫ్లాట్లు బుక్ చేసుకున్న వారికి రూ.3,200కు ఒక చదరపు అడుగు చొప్పున విక్రయిస్తామని ప్రీ లాంచ్ ఆఫర్‌ను ప్రకటించారు. తమ అనుచరుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. సుమారు 350 మంది నుంచి అడ్వాన్సుల పేరుతో రూ.50-60 కోట్లు సేకరించారు. డబ్బులు చేతికి రాగానే స్పందించడం మానేశారు. అంతేకాదు.. అపార్టుమెంట్లు కట్టడం అటుంచి.. కొంపల్లిలో అపార్టుమెంట్ల నిర్మాణం కోసం సేకరించి పెట్టుకున్న 6 ఎకరాల 23 గుంటల భూమిని వేరే వ్యక్తులకు రూ.100 కోట్లకు విక్రయించేశారు. ఎప్పటికీ - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
ఆదివారం, మే 19, 2024

## మంత్రి మండలి సమావేశం వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

సీఎం, మంత్రులు సచివాలయానికి వచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని విభాగాల అధికారులు చేరుకున్నారు. ఏ క్షణమైనా అనుమతి వస్తుందని.. ఆ వెంటనే సమావేశం జరపాలని భావించారు. రాత్రి 7 గంటల వరకు వేచి చూసి మంత్రిమండలి సమావేశం వాయిదా వేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో రైతుల సంక్షేమం, అత్యవసరమైన ఇతర అంశాలపై చర్చించలేకపోయామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు.

**రేపటిలోగా అనుమతి రాకపోతే దిల్లీకి...**

ఈసీ నుంచి ఎప్పుడు అనుమతి వస్తే.. అప్పుడే మంత్రిమండలి భేటీ జరపాలని సీఎం నిర్ణయించారు. సోమవారంలోపు ఈసీ స్పందించని పక్షంలో అవసరమైతే మంత్రులతో కలిసి దిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి అనుమతి కోరతామని చెప్పారు.

## రేపు ఈసెట్ ఫలితాలు

**హైదరాబాద్:** పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ (గణితం) విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్, బీఫార్మసీ రెండో ఏడాదిలో ప్రవేశానికి నిర్వహించిన ఈసెట్ ఫలితాలను ఈ నెల 20న విడుదల చేయనున్నారు. ఆరోజు మధ్యాహ్నం 12.30 గంటలకు ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ లింబాద్రి ఫలితాలను విడుదల చేస్తారని ఈసెట్ కన్వీనర్ తెలిపారు.

## స్మృతి ఇరానీపై ప్రియాంక సంచలన వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ ఓడిపోయారు" అని ప్రియాంక గాంధీ విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో కిషోరి లాల్‌ను గెలిపించాలని ఆమె కోరారు. ఆయన తన జీవితమంతా ఈ అమేథీకే అంకితం చేశారని చెప్పారు. గత 40 ఏళ్లుగా కిషోరి లాల్‌కు అమేథీతో అనుబంధం ఉందని.. తన తండ్రి రాజీవ్ గాంధీతోనూ కలిసి పని చేసిన చరిత్ర ఆయనకుందని పేర్కొన్నారు. అంతేకాదు.. తన తల్లి సోనియా గాంధీతో పాటు సోదరుడు రాహుల్ గాంధీతోనూ కిషోర్ లాల్ కలిసి పని చేశారని గుర్తు చేశారు. అమేథీ తన ఇల్లు అని, ఈ ప్రాంతం ఓ కుటుంబం లాంటిదని.. దీనికి తామెప్పుడూ దూరంగా ఉండమని ప్రియాంక గాంధీ నొక్కి చెప్పారు. తమ కుటుంబ సభ్యుల తరహాలోనే అమేథీ ప్రాంత ప్రజలను చూసుకుంటామని, అది తమ బాధ్యత అని పేర్కొన్నారు. కిషోరి లాల్‌తో పాటు రాహుల్ సైతం అమేథీ తమ కుటుంబమని చెప్తూ ఉంటారని చెప్పిన ఆమె.. తాను అమేథీతో పాటు రాయ్‌బరేలీ కోసం నిరంతరం పని చేస్తూనే ఉంటానని మాటిచ్చారు. కాగా.. కాంగ్రెస్ కంచుకోట అయిన అమేథీలో ఆ పార్టీ ఎన్నడూ ఓటమి చవిచూడలేదు. కానీ.. 2019లో స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ ఓడిపోయారు. ఈసారి కిషోరి లాల్ ఈ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు.

## అపార్టుమెంట్ల పేరుతో మోసం..

(మొదటి పేజీ తరువాయి)

అపార్టుమెంట్ ఊసే లేకపోయేసరికి కస్టమర్లకు అనుమానం వచ్చింది. డబ్బులు చెల్లించిన వారిలో బీవీఎస్ ప్రసాదరావు సహా పలువురు బాధితులు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిసి ఫిర్యాదు చేశారు. సీపీ ఆదేశాలతో ఆర్థిక నేరాల విభాగం పోలీసులు రంగంలోకి దిగారు. డీసీపీ కె.ప్రసాద్ పర్యవేక్షణలో పూర్తి వివరాలు సేకరించి భారతి బిల్డర్స్ చైర్మన్, ఎండీ, సీఈవోలను అరెస్టు చేశారు. ప్రీ లాంచ్ ఆఫర్ అనగానే వెనకా ముందూ చూడకుండా డబ్బులు చెల్లించి మోసపోవద్దని, నమ్మకమైన నిర్మాణ సంస్థను ఎంచుకొని నిర్మాణం పూర్తయిన అపార్టుమెంట్లలో ఫ్లాట్లు కొనుగోలు చేయాలని, మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సీపీ అవినాష్ మహంతి ప్రజలకు సూచించారు.

## రేవంత్.. హామీలను నెరవేర్చలేరు

**ఫలితాల తర్వాత బీఆర్ఎస్‌కు.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల గుడ్ బై**

**రాష్ట్రంలో ప్రత్యామ్నాయం మేమే: కిషన్‌రెడ్డి**



**భువనగిరి టౌన్/హనుమకొండ టౌన్, మే 18:** ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే శక్తి సీఎం రేవంత్‌రెడ్డికి లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని తెలిపారు. భువనగిరిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక భేటీలో, హనుమకొండలో జరిగిన ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనం, బీజేపీ కార్యకర్తల భేటీలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని పొగుడుతూ, విపక్షాలను విమర్శిస్తూ కాలయాపన చేయడం రేవంత్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆ పార్టీలో ఉండే పరిస్థితి లేదని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ మొదలుకుని అన్ని పదవులకు బీజేపీ పోటీ చేస్తుందని, అందుకు స్థానిక నాయకులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే దానం, కడియం తరహాలో పార్టీ మారతాడని.. కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే రేవంత్‌రెడ్డి జపం చేస్తాడని అన్నారు. బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపిస్తే ప్రజా గొంతుకగా నిలుస్తారని కిషన్‌రెడ్డి తెలిపారు.

**సీఎంను కలిసిన బీజేపీ ఎమ్మెల్యేలు..**

మంత్రులు గొడవలు పడి ప్రభుత్వాన్ని కూల్చుకుంటే తామేమీ చేయలేమని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావ్ పటేల్, పైడి రాకేశ్ రెడ్డి సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యాన్ని కొనాలని, రుణమాఫీ చేయాలని కోరారు.

**వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేయాలి: రఘునందన్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేయాలని, లేదంటే ఆందోళనలు చేపడతామని బీజేపీనేత రఘునందన్‌రావు తెలిపారు. కేసులో ఆధారాలున్నా ఇప్పటి వరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఈ కేసుకు సంబంధించి డీజీపీ రవిగుప్తాను రఘునందన్ శనివారం కలిశారు. అనంతరం.. ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి పొంగులేటికి వియ్యంకుడు అయినందునే వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేయలేదా..? అని డీజీపీని అడిగామని చెప్పారు.

## జూన్ 1 నుంచి యాదాద్రిలో సంప్రదాయ దుస్తులతో ఆర్జిత పూజలు

**యాదగిరిగుట్ట:** యాదాద్రిలో పంచనారసింహుల దైవారాధనల్లో (ఆర్జిత పూజలు) పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని, ఈ ఆచారాన్ని జూన్ 1 నుంచి ఆచరణలోకి తెస్తున్నట్లు ఆలయ ఈవో ఎ.భాస్కర్‌రావు వెల్లడించారు. ఆర్జిత పూజలతో పాటు బ్రేక్ దర్శనానికి వెళ్లే భక్తులు కూడా సంప్రదాయ దుస్తులతో రావాలని ఆయన కోరారు. సీనియర్ సిటిజన్లకు ప్రతి మంగళవారం ఉచితంగా దైవదర్శనం చేసుకునే అవకాశాన్ని జూన్ నుంచి అమలులోకి తెస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు గంటపాటు ఈ దర్శనాలు ఉంటాయని చెప్పారు.

# ముందస్తు వానాకాలం

(మొదటి పేజీ తరువాయి)

సహా పలు జిల్లాల్లో ఆకస్మిక వర్షాలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజులు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు ఉంటాయని సూచించింది. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. 22వ తేదీ వరకు 'పసుపు 'రంగు హెచ్చరికలు జారీ చేసింది. అధిక ఉష్ణోగ్రతలు నమోదైన సమయంలో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి ఒక్కసారిగా కుండపోత వర్షాలు సంభవిస్తుంటాయి. ప్రస్తుతం తీవ్రమైన ఎండలు లేనప్పటికీ ఏప్రిల్‌లో నమోదైన రికార్డుస్థాయి ఎండలు ఇప్పుడు ప్రభావం చూపిస్తున్నాయి. ఈ ఏడాది గరిష్ఠంగా 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరోవైపు నైరుతి రుతుపవనాల ఆగమనానికి సానుకూల పరిస్థితులు ఏర్పడటంతో ఒకదాని వెంట ఒకటి ఆవర్తనాలు ఏర్పడుతున్నాయి. మే 31న నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయని భారత వాతావరణశాఖ ఇప్పటికే ప్రకటించింది.

**పడిపోతున్న సాధారణ ఉష్ణోగ్రతలు**

ఈ నెల రెండో వారం నుంచి ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నాయి. వీటి కారణంగా హనుమకొండలో 41.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కావాల్సి ఉండగా 11.3 డిగ్రీలు తగ్గి 30 డిగ్రీలకు పడిపోయింది. ఇదే తీరులో రామగుండంలో సాధారణం కన్నా 9.2, హైదరాబాద్‌లో 7.9, మెదక్‌లో 7.3, నిజామాబాద్ 6.8, ఖమ్మం 5.1, మహబూబ్‌నగర్ 5, ఆదిలాబాద్ 4.9 డిగ్రీలు తగ్గాయి. రాత్రిపూట ఉష్ణోగ్రతల్లోనూ భారీగా తగ్గుదల కనిపిస్తోంది. మార్చి నుంచి మే 18 వరకు రాష్ట్రంలో 51.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 66.4 మిల్లీమీటర్లు నమోదైంది. 23 జిల్లాల్లో సాధారణం కన్నా ఎక్కువగా వానలు కురిశాయి. అయితే ఈ నెలాఖరులో నాలుగైదు రోజులు ఎండలు కొంతమేర పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ భావిస్తోంది.

**హైదరాబాద్ హైరానా..**

రాజధాని నగరం శనివారం మరోమారు జలమయమైంది. సాయంత్రం ముంచెత్తిన వర్షానికి ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యధికంగా జీహెచ్ఎంసీ పరిధిలోని శేరిలింగంపల్లిలో 6.8 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. హయత్‌నగర్‌లో 5.6, ఉప్పల్ 4.7, రామంతాపూర్ 4.7 సెం.మీ. పడింది. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలోకి వచ్చే అనేక ప్రాంతాల్లో గంటపాటు భారీగా వాన కురిసింది. హైదరాబాద్‌లోని ప్రధాన రహదారులు వాగులను తలపించాయి. అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిలో పలు చోట్ల వాహనాలు నిలిచిపోయాయి. వనపర్తి, సూర్యాపేట, సంగారెడ్డి జిల్లాల్లోనూ ఓ మోస్తరుగా పడ్డాయి.

# ప్రభుత్వ రంగంలో తొలి మెగాఫుడ్ పార్క్

(మొదటి పేజీ తరువాయి)

13న శంకుస్థాపన చేసింది. పార్క్ కోసం సేకరించిన మొత్తం భూమిలో 85.85 ఎకరాలను ఆహారశుద్ధి ప్రత్యేక మండలిగా మార్చింది.

**సమగ్ర ప్రణాళికతో..:** రాష్ట్ర పరిశ్రమల శాఖ అధికారులు దేశవిదేశాల్లో పర్యటించి.. పార్క్‌కు సంబంధించిన బృహత్తర ప్రణాళిక రూపొందించారు. మొత్తం స్థలంలో 41.26 ఎకరాలను నిర్మాణాలు, ఇతర మౌలిక వసతులకు, 10.45 ఎకరాలు రోడ్లకు కేటాయించారు. రూ.109.44 కోట్ల వ్యయంతో అంతర్గత రోడ్లు, మురుగు, వాననీటి పారుదల వ్యవస్థ, సెంట్రల్ లైటింగ్, 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, మంచినీటి వసతి సౌకర్యం కల్పించారు. మెగా పార్కు కోసం విశాలమైన పరిపాలనాభవనం, సరకుల నిల్వ గోదాం, స్టాండర్డ్ డిజైన్ కర్మాగారం, ప్యాక్ హౌస్, శిక్షణ కేంద్రం, కోల్డ్ స్టోరేజీ, వ్యర్థాల శుద్ధి కేంద్రం, క్యాంటీన్, వేబ్రిడ్జిలను నిర్మించారు. వాషింగ్, గ్రేడింగ్, వేయింగ్, ప్యాకింగ్ వంటి సదుపాయాలతో పాటు రీఫర్ వ్యాన్లు, మెటీరియల్ హ్యాండ్లింగ్, రీపెనింగ్ ఛాంబర్లు ఉన్నాయి. పార్కింగ్ వసతులు కల్పించారు. పార్క్ చుట్టూ ప్రహరీ నిర్మించారు.

**సమీపంలో వివిధ పంటల సాగు..:** స్థానికంగా లభించే పండ్లతో ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు గాను మెగా ఫుడ్‌పార్క్ శంకుస్థాపన నుంచే సమీపంలోని సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో 203 ఎకరాల్లో జామ, మామిడి, జీడిమామిడి, కొబ్బరి, ఆయిల్‌పామ్, సపోటా, నిమ్మ, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేసేలా రైతుల్ని అధికారులు ప్రోత్సహించారు. అవి ఏపుగా ఎదిగి ఫలసాయాలు లభిస్తున్నాయి. మరోవైపు, పార్కుకు 200 కిలోమీటర్లలోపు దూరంలోని వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో మొక్కజొన్నబీ నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వరిబీ నల్గొండ, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో మామిడిబీ నల్గొండ, వరంగల్‌లలో మాంసంబీ నల్గొండ, వరంగల్‌లలో కోళ్లు, గుడ్లు, పాలుబీ వరంగల్, ఖమ్మం, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో మిర్చి ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. మౌలిక వసతుల నిర్మాణాలు పూర్తి కావడంతో పాటు ముడి వనరులు పుష్కలంగా అందుబాటులో ఉండటంతో ఈ పార్క్‌ను ప్రారంభించాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది.

**పరిశ్రమలకు స్థలాలు:** పార్కులో వివిధ కంపెనీలకు స్థలాలు కేటాయించి.. వాటి ద్వారా ఆహారశుద్ధి రంగానికి సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు చేయించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 40.32 ఎకరాల్లో పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేయనుంది. ప్రస్తుతం 26 ఎకరాల్లో మౌలిక వసతులున్నాయి. పారిశ్రామిక యూనిట్లకు దరఖాస్తులు కోరగా.. 70 సంస్థలు ముందుకొచ్చాయి. వీటిలో అయిదు సంస్థలకు స్థలాలు కేటాయించారు. మిగిలిన సంస్థలకు వివిధ పంటలకు సంబంధించిన యూనిట్లు కేటాయించాలని నిర్ణయించారు. ప్రధానంగా అధునాతన రైస్ మిల్లులు, తవుడు నూనె తయారీ, పామాయిల్, బియ్యం ఆధారిత స్నాక్స్, నూడుల్స్, పఫ్ఫ్‌డ్ రైస్, వెర్మిసెల్లి, ఇతర ఆహార ఉత్పత్తుల యూనిట్లు, ప్యాక్ హౌస్.. కూరగాయలు, పండ్లు, మిర్చి, మొక్కజొన్న శుద్ధి యూనిట్లు.. మసాలాలు, సుగంధ ద్రవ్యాల సరఫరా యూనిట్లు.. చేపలు, మాంసాహార పదార్థాల శుద్ధి, తయారీ యూనిట్లకు స్థలాలను కేటాయిస్తారు. ఇక్కడ ఏర్పాటు చేసే పరిశ్రమలకు స్టాంపు డ్యూటీ వంద శాతం తిరిగి చెల్లిస్తారు. భూమార్పిడి సందర్భంగా ప్లాట్ల ధరలో గరిష్ఠంగా రూ.పది లక్షల వరకు 25 శాతం రాయితీ ఇస్తారు. యూనిట్‌కు రూపాయి చొప్పున అయిదేళ్లపాటు విద్యుత్ రాయితీ లభిస్తుంది. అయిదేళ్లపాటు చిన్న పరిశ్రమలకు, మహిళా పారిశ్రామికవేత్తలకు ఎస్‌జీఎస్‌టీలో 100 శాతం, మధ్యతరహా పరిశ్రమలకు 75 శాతం తిరిగి చెల్లిస్తారు. యంత్రాల వ్యయంలో 10 శాతం, నైపుణ్యాభివృద్ధిలో 50 శాతం రీయింబర్స్‌మెంట్ లభిస్తుంది. చిన్న పరిశ్రమలకు, మహిళలకు పావలా వడ్డీ, రూ.20 లక్షల వరకు పెట్టుబడి రాయితీ అందిస్తారు. కేంద్ర ప్రభుత్వ పథకం కింద ప్రైవేటు వ్యాపారవేత్తలకు రూ.5 కోట్ల వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్, రైతు ఉత్పత్తి, స్వయం సహాయక సంఘాలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.10 లక్షల గ్రాంట్ ఇస్తారు.

**చేరువగా రవాణా..:** మెగా ఫుడ్‌పార్క్‌కు రవాణా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. బుగ్గపాడు సమీపంలో 365, 216, 65 నంబరు జాతీయ రహదారులతో పాటు నాగ్‌పూర్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి ఉన్నాయి. కాకినాడ పోర్టు 184 కి.మీ. దూరంలో, మచిలీపట్నం (170 కి.మీ.), విశాఖపట్నం (325 కి.మీ.), కృష్ణపట్నం 420 కి.మీ. దూరంలో ఉన్నాయి. విజయవాడ విమానాశ్రయం 111 కి.మీ., హైదరాబాద్ ఎయిర్‌పోర్టు 299 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. రైల్వే స్టేషన్లలో కొత్తగూడెం (49 కి.మీ.), ఖమ్మం (92 కి.మీ.), కొండపల్లి (95 కి.మీ.) కూడా చేరువగానే ఉన్నాయి.

**దేశానికి తలమానికంగా తీర్చిదిద్దుతాం**




బుగ్గపాడు మెగా ఫుడ్‌పార్క్ ఏర్పాటుకు నేనే చొరవ తీసుకున్నాను. హరితంగా, పర్యావరణహితంగా, అన్నదాతలకు మంచి లాభాలు కల్పించే బృహత్తర లక్ష్యంతో దీన్ని నిర్మించాం. దీన్ని దేశానికి తలమానికంగా తీర్చిదిద్దుతాం. రైతులకు వరంగా, జాతీయస్థాయి పెట్టుబడులకు కేంద్రంగా మారుతుంది. పార్క్‌లో పరిశ్రమలకు స్థలాలు కేటాయిస్తాం. జామ, మామిడి ప్రాసెసింగ్ యూనిట్లను మొదట్లోనే ప్రారంభిస్తాం. పార్క్ కోసం 200 ఎకరాల స్థలం అందుబాటులో ఉంది. యూనిట్లు ప్రారంభమయ్యాక మరింత విస్తరిస్తాం. **- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

# విద్యుత్ అంతరాయాల నివారణకు ప్రత్యేక చర్యలు

**ఎన్పీడీసీఎల్ పరిధిలో 'సైదీ సైఫీ' విధానం అమలు**

**అటవీ ప్రాంతాల్లో 'ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్'**

**ఇటీవల ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలోని ఎస్ఎస్ కౌటాల విద్యుత్**



**వరంగల్:** ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(ఎన్పీడీసీఎల్) పరిధిలో కరెంటు సరఫరాలో అంతరాయాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. డిస్కం పరిధిలో ఉన్న 16 సర్కిళ్లకు 16 మంది నోడల్ అధికారులను నియమించారు. వీరు విద్యుత్ సరఫరా నష్టాలను తగ్గించి, నాణ్యత పెంచడంతోపాటు సత్వర సేవలు అందేలా చర్యలు తీసుకుంటారు. మరోవైపు, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఎక్కడ కలిగింది, ఎంత సమయం కరెంటు నిలిచిపోయిందనే వివరాలు పక్కాగా తెలుసుకునేందుకు 'సైదీ సైఫీ' విధానం అమలు చేస్తున్నారు. దీని ఆధారంగా ఎప్పటికప్పుడు నిర్వహణ చేపడుతుండటంతో ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యం 33 శాతం తగ్గినట్టు అధికారులు గుర్తించారు. ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం లాంటి చోట్ల దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఫీడర్లు ఉన్నచోట రూ.13 కోట్లతో 'ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్' విధానం ప్రారంభించ నున్నారు. దీనివల్ల ప్రతి 5 కిలోమీటర్ల పరిధిలో అంతరా యం ఎక్కడ ఏర్పడిందో కనుగొని, సేవలను వెంటనే పునరు ద్ధరించే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 'కవ్వాల్' అభయారణ్యంలో ఉప కేం ద్రం నుంచి ఫీడర్ 70 కిలోమీటర్ల దూరంలో ఉం టుంది. అలాంటిచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే కొత్త విధానంలో సత్వరంగా సేవలు పునరుద్ధరిస్తారు. మరోవైపు, వర్షాకాలం నేపథ్యంలో రాత్రివేళల్లోనూ సిబ్బంది అప్రమత్తం గా ఉండేలా సీఎండీ వరుణ్‌రెడ్డి చర్యలు తీసుకుం టున్నారు. కరెంటు సరఫరా పరిస్థితిని పరిశీలించేందుకు ఆయన అర్ధ రాత్రి పూట కూడా సబ్‌స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు.

**మేటి సేవలు అందించే ఉద్యోగులకు బహుమతులు:** ఎన్పీడీసీఎల్ పరిధిలో కరెంటు సరఫరాలో అంతరాయాలను గణనీయంగా తగ్గించి, వినియోగదారులకు మేలైన సేవలు అందించేందుకు ఉద్యోగుల పనితీరును మెరుగుపరచాలని నిర్ణయం తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో బాగా పనిచేస్తున్న ఉద్యోగులకు 'బెస్ట్ పర్ఫార్మర్స్ ఆఫ్ ద మంత్' పేరుతో బహుమతులు ఇవ్వాలని సీఎండీ నిర్ణయించారు. ఇంజినీరింగ్ అధికారుల నుంచి జూనియర్ లైన్‌మెన్ల వరకు వీటిని ఇస్తారు. ఏప్రిల్ నెలకు సంబంధించి 16 సర్కిళ్లలో 54 మంది ఉద్యోగులను ఎంపిక చేశారు. ఇలా ప్రతి నెలా మేటి పనితనం కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహకాలు అందించనున్నారు.

# మాదంటే మాదే!



సీఐలు కె.విజయవర్ధన్, శ్రీనాథ్, రాహుల్‌దేవ్ అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు యత్నించారు. శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డిల వద్ద ఉన్న పత్రాలను పోలీసులు పోలీస్ స్టేషన్‌లో పరిశీలించారు. అదే సమయంలో స్టేషన్ వద్దకు వచ్చిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఆయన అనుచరులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. గేటు బయట బైఠాయించారు. పరస్పర ఫిర్యాదులతో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డిలతో పాటు శేరి శ్రీనివాస్‌రెడ్డి, బషీర్, సుధామలపై పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివాదానికి కారణమైన స్థలాన్ని సర్వే చేయించాలని కుత్బుల్లాపూర్ తహసీల్దార్ రహమాన్‌ను పోలీసులు కోరినట్లు సమాచారం.

**2011లో కొనుగోలు చేశాం: మల్లారెడ్డి**

2011లో రెండున్నర ఎకరాల భూమిని తాను, కుమారుడు భద్రారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి కొనుగోలు చేసినట్లు మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. అప్పటి నుంచి మున్సిపాలిటీకి పన్నులు చెల్లిస్తున్నామన్నారు. విద్యుత్ మీటర్లు కూడా తమ పేర్లపై ఉన్నాయని చెప్పారు. స్థలంలో షెడ్లు వేసి అద్దెకు ఇచ్చామన్నారు. శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరులతో కలిసి శుక్రవారం రాత్రి దౌర్జన్యంగా షెడ్లను ధ్వంసం చేశారన్నారు. తన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. శేరి శ్రీనివాస్‌రెడ్డి, బషీర్, సుధామ అనుచరులపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

**న్యాయస్థానం తీర్పుతోనే..:** జీడిమెట్ల గ్రామంలోని సర్వే నంబరు 82లో సుధామ నుంచి 2016లో 1.29 ఎకరాలు కొనుగోలు చేశామని బషీర్ తెలిపారు. సుమారు 15 మంది కలసి 300, 400, 500 గజాల చొప్పున కొన్నట్లు చెప్పారు. అప్పటినుంచి స్థలం తమ అధీనంలో ఉన్నా... అప్పటి ప్రభుత్వం అండతో తమను బయటకు పంపారని ఆరోపించారు. దీనిపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించామన్నారు. ఆ స్థలంలోకి మల్లారెడ్డి కుటుంబ సభ్యులెవరూ ప్రవేశించ వద్దంటూ 2016లో న్యాయస్థానం తీర్పు ఇచ్చిందన్నారు.

# సిమెంటుపరిశ్రమ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి: సిఐటియు డిమాండ్

వాయిస్ టుడే చింతలపాలెం మండల రిపోర్టర్: సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో జువారి సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సమావేశం శౌరి అధ్యక్షులు జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను. సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వట్టెపు సైదులు పాల్గొని మాట్లాడుతూ. సిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు ఏమాత్రం రక్షణ కల్పించడంలో పరిశ్రమ యాజమాన్యం వైఫల్యం చెందుతున్నారని వారు విమర్శించినారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుగుణంగా చట్టాలను తీసుకువచ్చినారని వారు అన్నారు. దేశవ్యాప్తంగా సిఐటియు సిమెంట్ పరిశ్రమలు పనిచేసే కార్మికులకు న్యాయమైన కోరికలను తీర్చాలని వారి డిమాండ్ చేసినారు. షెడ్యూల్ పరిశ్రమ కార్మికులకు ఉద్యోగ భద్రత .పిఎఫ్. ఈఎస్ఐ .బోనస్ .లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లేబర్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు విమర్శించినారు. 46 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోళ్లు తీసుకొచ్చి బిజెపి ప్రభుత్వం కార్మికులపై సవితి తల్లి ప్రేమ చూపుతున్నారని వారు అన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు అగ్రభాగంగాఉందని వారన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమల వేలాదిమంది.పని




చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు చాలీసాలని వేతనాలతో కార్మికులను శ్రమ దోపిడీ గురి చేస్తున్నారని వారు విమర్శించినారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులు రాజస్థాన్. పంజాబ్. గుజరాత్. వివిధ రాష్ట్రాల నుండి కార్మికులను తక్కువ వేతనాలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని వారు విమర్శించినారు. జువారి సిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచకపోగా వారిపై యాజమాన్యం కాంట్రాక్టర్ అనేక వర్తిల్లకు గురి చేస్తున్నారని వారన్నారు. ఇప్పటికే సుప్రీంకోర్టు తీర్పును కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తీర్పునిస్తే అమలు చేయడంలో సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం ఏ మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని వారు డిమాండ్ చేసినారు. జిల్లాలో పరిశ్రమల పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు రానున్న కాలంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి. హుస్సేన్. జయరాజు. జోజప్ప. రవి .శీను. వెంకయ్య .నాగయ్య. వీరబాబు .రాంబాబు. భాగ్యరాజు.రవి.సాంబ. నాగరాజు. శీను.రవి .వెంకయ్య. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మే 18) : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ ఫాక్స్ సాగర్ వద్ద ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, నాగిరెడ్డి, తులసి, జగదీశ్, రాహుల్, బాలాజీ, భాస్కర్ రెడ్డి, కరణ్, హరి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి .. పేదలకు పెన్నిధి

### ఎమ్మెల్యే అరకపూడి గాంధీ

శేరిలింగంపల్లిబీ మే 18(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం కు చెందిన కొండపర్తి రమేష్ బాబుకి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సహాయ మంజూరైన రూ.2, లక్షల రెండ ఆర్థిక సహాయానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎల్ ఓ సి మంజూరి పత్రాలను బాధిత కుటుంబానికి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావుతో ఎమ్మెల్యే అరకపుడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన పార్టీ కార్యకర్తను పరామర్శించిన బండి రమేష్



కూకట్ పల్లి, మే 18(వాయిస్ టుడే) అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం పరామర్శించారు. బోయినపల్లి దుబాయ్ గేట్ కు చెందిన అబ్దుల్ అస్లాం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇతని తండ్రి అబ్దుల్ సత్తార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా కొనసాగాతున్నారు. సత్తార్ కు ఇటీవల గుండెపోటు రావడంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది శనివారం తన నివాసానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న రమేష్ సత్తార్ ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని, ఎప్పటి మాదిరిగా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్తార్, అతని కుటుంబ సభ్యులు రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, నాయకులు రాజేందర్, డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, విజయ కాంత్ రెడ్డి, శ్రీరాములు, ఆనందబాబు, అస్లాం ఉన్నారు.

## ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో ధన్వంతరి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం యాగశాలలోని నిర్వహిస్తున్న హెూమంలో పాల్గొన్నారు.బీర్ల ఐలయ్య కి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఆలయ నిర్వాహకులు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**రైస్ మిల్లులను సందర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- అలేరు పట్టణంలోని మల్లికార్జున ఆగ్రో రైస్ మిల్లును ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అధికారులతో, రైస్ మిల్లు యజమానుల తో మాట్లాడారు.రైస్ మిల్లులో ఉన్న ధాన్యం నిలువను పరిశీలించారు.గత వానాకాలం,యాసంగి ధాన్యం నిలువ ఉండటం వల్లే ఈ కాలం ధాన్యం ఆన లోడింగ్ కు ఇబ్బందులు అవుతున్నయని పరిశీలినలో తెలుసుకున్నారు.అనంతరం ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డును పరిశీలించారు.రైతులతో,హామలి కార్మికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం పట్టణంలో విద్యుత్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు.ఎక్కడ కూడా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.గతం కంటే ప్రస్తుతం విద్యుత్ ఎక్కువగా అందిస్తున్నట్లు అధికారులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి తెలిపారు.ఈ



సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.గత వానాకాలం,యాసంగి,ధాన్యం 3.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గోదాములో నిల్వలు ఉండటం వల్ల ఈ కాలం ధాన్యం నిలువ కు ఇబ్బందులు వస్తున్నాయన్నారు.గతంలో జూన్ 30వరకు కొనుగోళ్లు జరిగేవని,కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం లో అధికారుల చొరవ తో మరో 10రోజుల్లో టార్గెట్ పూర్తి చేస్తూ రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు.ఆరుగాలం కష్టపడి పంటను పండించిన రైతులు ఎవ్వరు ఆధర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని,ప్రతి గింజను ఈ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు.ప్రతి పక్షాలు అబద్దపు ప్రచారాలు చేసి రోడ్డు ఎక్కుతున్నారని అన్నారు,వరి వేస్తే ఉరి అన్న వారు నిరసన చేయడానికి అనర్హులు అన్నారు.రైతుల రుణమాఫీ కోసం,500రూపాయల బోనస్ ఇవ్వటం కోసం రైతులకు పెద్దపీట కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తుందన్నారు.



## సీఎంకు లేక రాసిన బీజేఎంసీ సభ్యులు

**రిజిస్ట్రేషన్ ధరలు పెరిగినప్పుడల్లా ఇంటి పనులు పెరుగుతున్నయ్**

**ఇంతటి భారం మోయలేమంటున్న యజమానులు.**

బండ్లగూడ జాగిర్,మే 18,(వాయిస్ టుడే) :- గండిపేట్ మండల పరిధిలోని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎం సుధాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, ఉపాధ్యక్షులు నదీమ్,వినయ్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి ప్రమీల కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న ఇంటి పన్ను సమస్యలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు బి జె ఏం సి ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లో ప్రస్తుతము అమలు పరుస్తున్న ఇంటిపన్ను లెక్కింపు విధానము వలన మునిసిపాలిటీలో నివసిస్తున్న ఇంటి యజమానులకు ఒకొక్క రకంగా ఇంటిపన్ను రావటంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియచేస్తూ లేఖలో పేర్కొన్నాట్లు తెలిపారు. మునిసిపాలిటీ అధికారులు రెజిస్ట్రేషన్ విలువకు ఇంటిపన్నుకు ముడిపెట్టి లెక్క కడుతున్నారని తద్వారా ఇబ్బందులు వస్తున్నాయని, రెజిస్ట్రేషను ధరలు పెరిగినప్పుడల్లా దానికి అణుగుణంగా ఇంటిపన్నులు కూడా మారటంతో ఇంటి పన్నును రెజిస్ట్రేషన్ ధరలతో ముడిపెట్టకుండా వార్షిక అద్దె విలువ పద్దతిన ఇంటిపన్ను నిర్ధారించాలని కోరడం జరిగిందన్నారు.త్వరలోనే ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు కలిసి, ఇంటిపన్నులు, నిటి సరఫరా ఇతర ముఖ్య సమస్యలపై ముఖ్యమంత్రి ద్రుష్టి కి తీసుకెళ్తామన్నారు.



## నల్లగుట్ట లక్ష్మీనరసింహాస్వామి ఆలయ జయంతి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కి ఆహ్వానం

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మే 18) : గాజులరామారం లోని శ్రీ శ్రీ శ్రీ నల్లగుట్ట లక్ష్మి నరసింహ స్వామి వారి జయంతి ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శనివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలతో పాటు, ఆలయ జయంతి ఉత్సవాలకు ఆయన్ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనా గుప్తా, యాదగిరి, నర్సింహా రెడ్డి, సురేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## కరాటే క్రీడాకారిణి సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిలుకానగర్ డివిజన్ కి చెందిన సాయి తేజ ఇటీవల జరిగిన కరాటే పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ కరాటే పోటీలకు ఎంపిక అయ్యారు. చిలుకనగర్ డివిజన్ BRS పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు ద్వారా క్రీడాకారుడు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని డాక్టర్ ఎస్ రావు డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారున్ని సన్మానించి అండగా ఉంటానని తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన తెలిపారు.



## శ్రీ వాసవి మాత జయంతి ప్రత్యేక పూజలో పాల్గొన్న డిప్యూటీ మేయర్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మే 18) : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ శ్రీ పట్టాభి రామాంజనేయ స్వామి ఆలయంలో ఆర్యవైశ్య కుల దేవత అయిన శ్రీ వాసవి మాత జయంతి సందర్బంగా ప్రగతి నగర్ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించే కుంకుమ పూజ, అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ప్రగతి నగర్ సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ చాలా సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంగునూరు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రాజేందర్, వీరమల్లి జనార్ధన్, కోశాధికారి పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ మురళి, కల్చరల్ సెక్రెటరీ అల్లాడి మహేష్, 22 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకర్ గుప్తా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 19 మే, 2024



## ప్రమాదవశాత్తు గాయపడిన వ్యక్తికి ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం

శేరిలింగంపల్లి, మే 18(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్‌లోని శ్రీరామ్ నగర్‌లో నివసించే నిరుపేద కుటుంబానికి చెందిన రామయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు తన అర్థ బాగం చర్మం కాలిపోయింది. బి ఎన్ వి వై ట్రస్ట్ ద్వారా వారికి ఆర్థిక సహాయం చేశారు. ఇక్కడ బి ఎన్ వి వై ట్రస్ట్ చైర్మన్ బిఎన్ వీరు యాదవ్ రూ.20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదవశాత్తు గాయపడిన వ్యక్తి త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.



## తడిసిన దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### – బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్

జమ్మికుంట మే 18(వాయిస్ టుడే):జమ్మికుంట పట్టణ వ్యాప్తంగా కొనుగోలు సెంటర్లలో అకాల వర్షాలతో తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి , రూ.500 బోనస్ ప్రకటించాలని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు త్వరగా జరగకపోవడంతో ధాన్యం తడిసి ముద్దయి మొలకెత్తుతున్న నేటికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల సమీక్ష లేదు చిత్తశుద్ధి అంతకన్న లేకపోవడంతో శనివారం రోజున మొక్కజొన్న మరియు వడ్ల కొనుగోలు సెంటర్ కు వెళ్లి తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామిమేరకు ఎలాంటి కటింగ్ లు లేకుండా తడిదాన్యం కొనుగోలు చేసి క్వింటాలు కు 500/-రూ. బోనస్ ప్రకటించి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, కోర రవీందర్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇటికల స్వరూప, ఎద్దుల పురం అశోక్, మేక సుధాకర్ రెడ్డి, కొమ్ము అశోక్, రావుల శ్రీనివాస్, ఠాగూర్ రాకేష్, మోడం రాజు, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, సమ్మిరెడ్డి, ఎర్ర వెంకటేష్, %ూ% రామస్వామి, తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ బరిలో పుల్లూరి స్వప్న సదానందం దంపతులు



జమ్మికుంట మే 18(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుల్లూరి సదానందం మరియు వావిలాల మాజీ ఎంపిటిసి గా పేద ప్రజలకు ఎంతో సేవా కార్యక్రమాలు అందించడం జరిగింది. తెలంగాణ ఉద్యమ కాలంలో వెన్నంటే ఉండి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతూ, పార్టీ జెండాను కాపాడుతూ గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కరుడుఘట్టిన కాంగ్రెస్ వాదిగా ముద్ర వేసుకున్నారు. అలాంటి ఉద్యమ కార్యకర్తకు మంచి పదవులు వెతుక్కుంటూ రావడం అనేది జరుగుతూ ఉంటుంది. కానీ కొందరు ఉద్యమ ద్రోహులు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వారు ఎన్నో విశ్వప్రయత్నాలు చేస్తున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి గుండె చప్పుడు పుల్లూరి స్వప్న సదానందం దంపతులకు జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావాలని ఆశిస్తున్నారు. ఎందుకంటే పేద ప్రజలకు ఇంకా ఎక్కువ సేవ చేసే అవకాశం ఈ పదవి వల్ల లభిస్తుంది అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దల మదిలో కూడా పుల్లూరి దంపతుల పేరు మాత్రమే వినబడుతుంది. ఎందుకంటే జెండా మోసి కార్యకర్తలను నడిపించి ఎన్నో ఉద్యమాలు చేసి జైలు జీవితాన్ని అనుభవించి అన్నిటిలో పాలుపంచుకున్న వ్యక్తి ఈ పదవికి అర్హుడుగా కరీంనగర్ జిల్లా పెద్దలు, మంత్రులు, భావిస్తున్నట్లు తెలుస్తుంది .మంచి జరగాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కోరుకుంటున్న తరణము ఇది.

## అనంతారం లో అంగరంగ వైభవంగా బ్రామ్మం గారి నాటక ప్రదర్శన



ఇల్లంతకుంట : ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శ్రీ పోతులూరి వీర బ్రమ్మం గారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన ను అంగరంగ వైభవంగా కన్నులకు కట్టిన విధంగా చాలా గొప్పగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దమనుషులు, యువకులు కలిసి గత రెండు నెలలుగా బ్రమ్మం గారి జీవిత చరిత్ర ను ఒంటపట్టించుకుని అట్టి ప్రదర్శన పట్ల నిష్టగా సాధన చేసి గ్రామంలోని గెస్ట్ హౌస్ ఆవరణలో అత్యద్భుతంగా రెండు రోజులుగా నాటకాన్ని ప్రదర్శించారు. గ్రామాల్లో కనుమరుగవ్వు అవుతున్న అలనాటి కళలను సరికొత్త విధంగా ముందుకు వచ్చి గ్రామంలో ప్రదర్శించడం పట్ల గ్రామస్తులు కళకాళరులను అభినందించారు. వారికీ మద్దతుగా చుట్టూ ప్రక్క గ్రామాల నాటి కళకళాకారులూ తొడ్పాటు నందించి సహకరించి నాటక ప్రదర్శన ను విజయవంతం చేసారు. గ్రామ మాజి వార్డ్ సభ్యుడు కళాకారుడు సింగరి శ్రీనివాస్ తన విలక్షణ నటనతో ద్విపాత్ర లను పోషించి గ్రామస్తుల మన్ననలును పొందారు. ఈ కార్యక్రమం లో కళకారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని అరగోస పెడుతుంది

**కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవు... తడిసిన వడ్లన్నీ కొనాల్సిందే**

**కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**




కరీంనగర్ మే 18(వాయిస్ టుడే )రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని అరగోస పెడుతుందని, నేటికీ కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేవని, అకాలకు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పంటను కాపాడుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారని, కనీస వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, అందుకే తడిసిన వడ్లన్నీ కొనాల్సిందేనని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు డిమాండ్ చేశారు. శనివారం కొత్త పల్లి లో వడ్ల కల్లాలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ వడ్ల కొనుగోలు మీద లేదని ఆయనమండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాల్లేవన్నారు. దీంతో ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకే దళారులకు అమ్ముకునే దుస్థితి వచ్చిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్మిన తరువాత డబ్బులు చెల్లిస్తారో కూడా తెలియని ఏర్పడిందన్నారు. పంటకు బోనస్ ప్రకటిస్తామని నేడు కాంగ్రెస్ చేతులెత్తేసిందని విమర్శించారు. ఎకరాకు రూ.14 వేల చొప్పున వెంటనే బోనస్ ఇస్తారా? లేదా? ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. జరిగిన ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రూ.2 లక్షల రుణమాఫీ డ్రామాలు చేసిందని, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. గతంలో పంట నష్టపోతే పరిహారం నేటికీ అందని దుస్థితి ఉందని, మళ్లీ ప్రస్తుతం పంట నష్టపోయే పరిస్థితులతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవలంభించిన విధానాలు ఒక్కటేనని , దొందూ దొందేన్నారు. పార్లమెంటు పరిధిలోని అనేక గ్రామాల్లో మండలాల్లో వడ్లు రాశులు పోసినా ఎవరూ కొనడం లేదన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన బోనస్ దేవుడెరుగు.,ఎమ్మెస్పీ కంటే రూ.5 వందలు తక్కువగా దళారులకు అమ్మాల్సిన పరిస్థితిని చెక్కదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కడార్ల రతన్ కుమార్, వేముల అనిల్, జిట్టవేణి రేణు, యువ ప్రశాంత్, పొర్తి అనిల్, మహేష్,ప్రతాప్, ఆనందచారి, మల్లారెడ్డి,శ్రీనివాస్, సదానందం, , తిరుపతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత గ్రూప్ -1 ప్రిలిమ్స్ గ్రాండ్ టెస్ట్

కరీంనగర్ మే 18(వాయిస్ టుడే )కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ లో గ్రూప్-1 ప్రిలిమ్స్ గ్రాండ్ టెస్ట్-1ను శనివారం నిర్వహించారు. ఈ పరీక్షను బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ పర్యవేక్షించారు. పరీక్షకు కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. అభ్యర్థుల సామర్థ్యతను, వారిలో ఉండే భయాన్ని పోగొట్టడానికి ఈ నమూనా పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

## అమ్మాయి కనిపించడం లేదు



భీమదేవరపల్లి వాయిస్ టుడే మే 18 : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో రితిక వయసు 24 సంవత్సరాలు అనే అమ్మాయి గురువారం రోజు రాత్రి ఇంటి నుండి కనిపించకుండాపోయింది. అమ్మాయి ఎరుపు రంగు, కోల మొఖము,కొంచెం మెల్ల కన్ను, నీలం రంగు పంజాబీ డ్రెస్, తెలుపు రంగు పైజామా, వేసుకొని ఉన్నది. అమ్మాయి కనిపించిన వారు ఈ కింది అడ్రస్ కు సమాచారం ఇచ్చిన వారికి పారితోషికం ఇవ్వడం జరుగుతుంది. అమ్మాయి కనిపించిన ఎడల ఈ ఫోన్ నెంబర్లకు సమాచారం అందించగలరు ఎస్సై వంగర.8712685132, పిఎస్ వంగర 8712685016. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి: దొగ్గలి శ్రీధర్



కరీంనగర్ టౌన్, మే 18 ( వాయిస్ టుడే): ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. విద్యా సంవత్సరం చివరి దశకు వచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటి వరకు అందలేదని అన్నారు. 2022 సంవత్సరం నుండి ఇప్పటి వరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖలోనే 114కోట్ల రూపాయల బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. దీనితో విద్యార్థులు మరియు కళాశాల యాజమాన్యాలు ఆందోళన పడుతున్నారని అన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. గత మూడు సంవత్సరముల నుండి స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేసి విద్యార్థులను మరియు కళాశాల యాజమాన్యాలను ఆదుకోవాలని శ్రీధర్ కోరారు. అలాగే బీసీ గురుకులాల్లో మరియు బీసీ సంక్షేమ వసతి గృహాల్లో తగినంత సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఎప్ సెట్ - 2024 ఫలితాలలో "అల్ఫోర్స్" ఘనవిజయం




కరీంనగర్ మే 18(వాయిస్ టుడే )శనివారం ప్రకటించబడిన ఎప్ సెట్- 2024 ఇంజనీరింగ్, అగ్రీకల్చర్, ఫార్మసి ఫలితాలలో "అల్ఫోర్స్" విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యద్భుత ర్యాంకులు సాధించారు.వి.హాసిని 114, ఎన్. హేమంత్ 157, జి. శ్రీహాస్ 166, కె. సుప్రియ 296, ఎన్. జ్ఞానద 480, వి. శ్రీముఖి 568, యమ్. వర్షిత్ 575, జి.సాయిమంజునాథ్ రెడ్డి 610, పి.జ్యోతిర్మయిరెడ్డి 863, శ్రీ వెన్నెల 876, తేజస్విని 942, ఏ.శివవరుణ్ 973, సి.హెచ్. అనూహ్య 950, పి.శ్రీనాథ్ 986, మలిహాఫాతిమా 992 వ ర్యాంకు సాధించారు. 16 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషం. 39 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 63 మంది విద్యార్థులు 3,000ల లోపు ర్యాంకులు, 116 మంది విద్యార్థులు 5,000 ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని ఈ సందర్భరముగా తెలియజేశారు.తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం "అల్ఫోర్స్"కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేశాయి. ఈ మధ్య ప్రకటించబడిన ఐఐటీ (మెయిన్ ) ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం సాదించింది. 450 మంది విద్యార్థులు ఐఐటీ (అడ్వాన్స్)కు అర్హత సాదించడం "అల్ఫోర్స్" మరో సంచలనం. పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ విద్యార్థుల కృషివల్ల "అల్ఫోర్స్" ఇంతటి ఘనవిజయాలు సాధించుకుంటున్నామని రాబోయే ఐఐటీ (అడ్వాన్స్ ) మరియు నీట్ ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" మహోన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని విశ్వసిస్తున్నామన్నారు . ఎప్ సెట్ 2024 ఫలితాలలో ర్యాంకులు సాదించిన మా "అల్ఫోర్స్" చిన్నారులను వారి తల్లిదండ్రులను మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నాను ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక,అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## షాద్‌నగర్‌లో లోక్ అదాలత్

### జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ పి.శ్రీదేవి

షాద్ నగర్ /వాయిస్ టుడే /మే 18: వచ్చే నెల జూన్ 1 వ తారీఖు నుండి లోక్ అదాలత్ ప్రారంభమై జూన్ 8 తారీఖున నిర్వహించనున్న లోక్ అదాలత్ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ నందు రంగా రెడ్డి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రటరీ పి.శ్రీదేవి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పాల్గొనగా, వారికీ పలు సూచనలను ఇచ్చారు. లోక్ అదాలత్ సందర్భంగా పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను సత్వరం పరిష్కరించుకొనేలాగా కక్షిదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని వారికి సహకరించి కేసులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా సహాయపడాలని ఆమె పోలీసులకు సూచించారు. తరువాత న్యాయవాదులను కూడా కేసుల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్, షాద్ నగర్ ప్రాంత అన్ని పోలీస్ స్టేషన్ల పోలీస్ ఆఫీసర్లు, కోర్టు పోలీసులు, మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన వారికి న్యాయం చేయాలి



కరీంనగర్ మే 18(వాయిస్ టుడే )ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.అకాల వర్షాలు,ఈదురు గాలులు, పిడుగుపాటుతో నష్టపోయిన పంటలను,ఆస్తులను సందర్శించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం జూగుండ్ల, వచ్చునూర్, నేదునూర్ తదితర గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి భాధిత రైతులతో మాట్లాడారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులైనా కూడా కొనుగోళ్ల ప్రక్రియ మందకొడిగా నడుస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు, స్థానిక ఎమ్మెల్యే కు ఎన్నికల మీద ఉన్న శ్రద్ద ప్రజల సంక్షేమంపై లేదని విమర్శించారు.వాతావరణ శాఖ సూచనలుస్తున్నప్పటికీ దాన్యం కొనుగోళ్లపై అధికారులు నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని అన్నారు. తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయకపోతే బీజేపీ పక్షాన తీవ్రమైన నిరసనలు చేస్తామని పేర్కొన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో ఈదురుగాలులలతో,పిడుగుపాటుతో చనిపోయిన పశువులకు,కూలిన ఇండ్ల కు నష్టపరిహారం అందించి భాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. జిల్లా ఈసీ మెంబర్ చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, దళిత మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పులేటి జీవన్,ఉప్పునూటి సాగర్, కానుగంటి మధుకర్ రెడ్డి, వర్ణ దేవేందర్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కందుకూరి ఈశ్వరాచారి,జూగుండ్ల మాజీ సర్పంచ్ సాయిల్ల ఎల్లేష్, లెంకల రవీందర్ రెడ్డి,ఉప్పులేటి చిరంజీవి,సోషల్ మీడియా ఇంచార్జి అంకారపు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయాలి

## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 18) ఉపాధ్యాయుల పదోన్నతులకు ఏర్పడిన న్యాయపరమైన ఆటంకాలన్ని తొలగిపోయినందున గత అక్టోబర్ లో అర్ధాంతరంగా నిలిపివేసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే పునఃప్రారంభించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలు, గురుకులాల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను కూడా వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు.

శనివారం స్థానిక టీచర్స్ భవన్ లో జిల్లా అధ్యక్షుడు బి కిషోర్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన సంఘ కార్యకర్తల సమావేశంలో చావ రవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేళ్ళుగా పదోన్నతులు, ఆరేళ్ళుగా బదిలీలు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులకు తీరని నష్టం జరుగుతున్నదని, సకాలంలో స్పందించి సమస్యలను పరిష్కారం చేయటంలో విద్యాశాఖ కమీషనర్ శ్రీదేవసేన నిర్లక్ష్యం కారణంగానే పదోన్నతుల్లో ప్రతిష్ఠంభన ఏర్పడిందని, ఇటీవల ఎన్సీటిఈ ఇచ్చిన వివరణ, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం పదోన్నతులకు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల స్థాయి మారని సందర్భంలో మరియు 23.08.2010 కి పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ తో నిమిత్తం లేకుండా పదోన్నతులు ఇవ్వాలని స్పష్టం చేయబడినందున ఉపాధ్యాయుల్లో టెట్ టెన్షన్ నుండి ఉపశమనం లభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గురువారం యుయస్పిసి, జాక్టో ప్రతినిధులతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం చర్చలు జరిపారని, ఆ సందర్భంగా ఎన్నికల సంఘం అనుమతితో పదోన్నతులు, బదిలీల నిర్వహిస్తామని ఇచ్చిన హామీ అమలుకు సత్వరమే పూనుకోవాలని కోరారు.

విద్యాశాఖ వైఫల్యాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి రోజురోజుకి దిగజారిపోతుందన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణలో సైతం విద్యాశాఖ అసమర్ధత వెల్లడైందన్నారు. భద్రాద్రి జిల్లా నుండి దరఖాస్తు చేసిన వారికి హైదరాబాదు, మెదక్ జిల్లా నుండి అప్లై చేసినవారికి ఖమ్మం, సత్తుపల్లి లో టెట్ పరీక్ష కేంద్రాన్ని కేటాయించటాన్ని టిఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. టెట్ విషయంలో ఎన్సీటిఈ ఏప్రిల్ 8న ఇచ్చిన వివరణను కమీషనర్ వెల్లడించకుండా ఉపాధ్యాయులతో టెట్ కు దరఖాస్తు చేయించడం ద్వారా లక్షల రూపాయలు వృధా చేయించారని, ఉపాధ్యాయులను మానసిక ఆందోళనకు గురిచేశారని రవి ఆరోపించారు. విద్యాశాఖలో సంక్షోభానికి కారణమైన కమీషనర్ శ్రీదేవసేనను ఆ బాధ్యతలనుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ట్రెజరీల్లో ఆమోదం పొంది ఆర్థికశాఖ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వరుసక్రమంలో తక్షణమే విడుదల చేయాలని, బకాయిపడిన 4 వాయిదాల డిఎలను విడుదల చేయాలని, నూతన ఉపాధ్యాయుల నియామకాలు జరిగేవరకు పాఠశాలల్లో విద్యావాలంటీర్లను, పారిశుధ్య నిర్వహణకు కార్మికులను నియమించాలని, అసంపూర్తిగా ఉన్న మనఊరు – మనబడి పనులకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ, కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు రాజయ్య, బిక్కు, నాయకులు శంకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మన వాళ్లు ఎవరు పరాయి వాళ్లు ఎవరు ఇప్పటికైనా తెలుసుకోండి

### జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే.18: నవాబుపేట్ మండలం, తన వాళ్ళు ఎవరో మన వాళ్ళు ఎవరో తెలుసుకోకుండా గతంలో బిఆర్ఎస్ పార్టీ పనిచేసిన వారిని మరచి నవబుపెట్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని , మండల రైతు సమన్వయ అధ్యక్షుడు, పదవిని, పార్టీకి ఎవరు. పనిచేస్తున్నారో తెలుసుకోకుండా మీరు నచ్చిన వ్యక్తులకు పదవిలిచ్చి ఇచ్చినారు ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ పదవులు అనుభవించి పార్టీకి రాజీనామా చేసి వేరే పార్టీలలకు వెళ్లిపోయారు జడ్చర్ల మండలంలో ఇదేవిధంగా పార్టీ పదవులు అనుభవించి అధికారంలో ఉన్నన్ని రోజులు పదవులు అనుభవించి అధికారం లేని సమయంలో వేరే ఇతర పార్టీలకు వెళ్లారు మన వరు మంది వావరు తెలుసుకొని పదవులు ఇస్తే పార్టీ బలంగా ఉంటుంది . ఇకనైనా కళ్ళు తెరుసుకొని జడ్చర్ల ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ,బి ఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వం బలపరిచి భవిష్యత్తులో ప్రజల మనసులను పొంది అధికారం వచ్చేవాళ్ళ మనమే అది గమనించండి లేకపోతే మీరు కూడా నష్టపోతారు. మీరు కూడా ప్రజల్లో లేకపోతే మనకు రాజకీయ భవిష్యతే లేకుండా పోతుంది . కాబట్టి ఇకనైనా తెలుసుకోండి లక్ష్మారెడ్డి, పార్టీకి ఎవరు పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు మరియు నవాబు పెట్ మండలం రైతు సమన్వాయ మాజీ అధ్యక్షుడు, అన్నవరం ఉమాపతి రెడ్డి, యమ్మన్ గండ్ల గ్రామం నవాబు పెట్ మండలం, అన్నవరం ఉమాపతి రెడ్డి అనే నేను ఇకముందు కూడా బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ. ఇకనైనా కొంతమంది స్వార్థపరులు మన పార్టీలో ఉన్నారు వాళ్లను కూడా గమనించండి మీరు కూడా ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటే మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది . నా జీవిత కాలాన్ని బి ఆర్ఎస్ పార్టీ కోసమే పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.



# సమన్వయంతో పనిచేద్దాం... సమస్యలు పరిష్కరించుకుందాం

**పై స్థాయి సిబ్బంది పనితీరు మార్గదర్శంగా ఉండాలి**

**వైద్య సేవలు మెరుగుపడాలి**

**ఉపాధ్యాయులు నిబద్దతో పనిచేయాలి**

**వానా కాలం వస్తోంది... జాగ్రత్తలు అవసరం**

**డయాల్సిస్ యూనిట్ల కోసం భట్టికి వినతి పత్రం అందజేత**

**జడ్పీ సమావేశంలో కూనంనేని**




భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కలిసికట్టుగా పనిచేసి సమస్యలు పరిష్కరించుకుందామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా ప్రజాపరిషత్ సమావేశమందిరం లో జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు వారివారి ప్రాతినిధ్యపు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ జిల్లా పరిషత్ సమావేశానికి అధికారుల హాజరు తక్కువగా ఉందని, 55 శాఖల అధికారుల్లో 12 శాఖలకు చెందిన అధికారులు హాజరుకాకపోవడం బాధాకరం అన్నారు. ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రజా సేవ చేయాలనే తపన ఉండాలని, పై స్థాయి ఉద్యోగుల పనితీరు ఆదర్శంగా ఉన్ననాడే క్రిందిస్థాయి వ్యవస్థ చక్కబడుతుందన్నారు. వ్యవస్థలో లోపాలు చక్కబడితే తప్ప పరిస్థితులు మారవని, అందుకు అంతా నిబద్ధతో పనిచేయాలని సూచించారు. రెండు రోజుల క్రితం వచ్చిన గాలిదుమారానికి రెండు రోజుల పాటు విద్యుత్లో తీవ్ర అంతరాయం ఏర్పడిందని, సమన్వయ లోపం వల్ల పునరుద్ధరణకు మరింత ఎక్కువ సమయం పట్టిందన్నారు. వైద్యకళాశాల, జిల్లా ఆస్పత్రి, మాత శిశు కేంద్రం ఉన్నప్పటికీ ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యసిబ్బందిలో జవాబుదారీ తనం లోపించిందనీ, ఇది చాలా ప్రమాదకరం అన్నారు. ఏజన్సీ ప్రాంతంలో అధికశాతం గిరిజనులు నివశిస్తుంటారని, కార్పోరేట్ స్థాయి వైద్యం చేయించుకోలేనివారు ప్రభుత్వాస్పత్రులను ఆశ్రయిస్తే గ్యారంటీ లేకుండా పోతుందన్నారు. సిబ్బంది కొరతను అధిగమించి మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని సూచించారు. వానా కాలం సంభవిస్తున్నందున మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయాలని, వాస్తవానికి మూడు మాసాలకు ఓసారి శుభ్రం చేయాల్సిన మంచినీటి ట్యాంకులను నెలలు తరబడి పట్టించుకోవడం లేదని, ఇలా అయితే ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తాయని చెప్పారు. మురుగు కాలువలను సైతం ఇప్పటినుంచే క్రమపద్ధతిలో శుభ్రం చేయాలని, లేదంటే వర్షాలు పడితే పరిస్థితి అదుపుతప్పి దోమలకు నిలయాలుగా మారే ప్రమాదం ఉందని చెప్పారు. విద్యావ్యవస్థలో పై స్థాయి నుండే లోపాలు ఉన్నాయని, వాటిని క్రమంగా సవరించుకాకపోతే నాణ్యమైన విద్య అందే పరిస్థితిలేదని, బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యాధికారులు సబ్జెక్టులవారిగా రివ్యూసమావేశాలు ఏర్పాటు ఆయా ఉపాధ్యాయులను ప్రశ్నించాలని, ఫలితాల శాతం తగ్గుముఖం పట్టడానికి గల కారణాలు విశ్లేశించి తగు జాగ్రత్తలు తీసుకున్ననాడే విద్యావ్యవస్థలోమార్పులు మొదలవుతాయని చెప్పారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోకుండా వ్యవసాయాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, భూసార పరీక్షలు నిర్వహించి ఏ నెలలో ఏఏ వంటలు వేస్తే అధిక దిగుబడులు వస్తాయో రైతులకు తెలపాలని చెప్పారు. అన్ని శాఖల్లో సమన్వయం లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని, ఇది చక్కబడిన నాడు సమూలమైన మార్పు వస్తుందన్నారు. తాను జిల్లా కేంద్రంలో ఉంటున్నందన అన్ని ప్రాంతాల సమస్యలపై ప్రజలు వచ్చి కలుస్తుంరని అందుకే జిల్లా నలుమూల సమస్యలు కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, ఏవైనా సమస్యలు ఉంటే అధికారులు తన దృష్టికి తీసుకొస్తే నేరుగా ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం ప్రభుత్వాస్పత్రుల్లో మరికొన్ని డయాల్సిస్ యూనిట్ల కోసం శుక్రవారం రాత్రి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హైదరాబాద్ లో మాట్లాడి వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లపాటు ఈ భవనంలోనే జిల్లా పరిషత్ సమావేశాలు జరుగుతున్నాయని, స్థలం సరిపోక చాలా మంది బయటే కూర్చోవాల్సి వస్తోందని, అధునాత హంగులతో సరికొత్త జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరాన్ని నిర్మించుకుందామని చెప్పారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు తమకు నాలుగు నెలలు గా గౌరవ వేతనాలు రావడం లేదని, మరి కొద్ది రోజుల్లో తన పదవీ కాలం ముగియనుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్,ఎటిసి నర్సిరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ కొత్యాల శ్రీనివాస్, సిఇఓ ప్రసూన రాణి, డిప్యుటీ సిఇఒ, చంద్రశేఖర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పౌల్ట్రీ రైతులపై విధించిన ఆస్తి పన్ను మినహాయింపు సమంజసమే

### షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ను సన్మానించిన పౌల్ట్రీ రైతాంగం

షాద్‌నగర్ /వాయిస్ టుడే/మే 18: షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పౌల్ట్రీ రైతులపై విధించిన ప్రాపర్టీ టాక్స్ (ఆస్తి పన్ను) మినహాయింపు ఎంతైనా సమంజసమేనని ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించి రైతాంగానికి న్యాయం చేయడం సముచిత ధర్మమని పౌల్ట్రీ రైతులు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుని కలిసి పాత బకాయిల వసూలు గురించి షాద్ నగర్ మున్సిపాలిటీ పౌల్ట్రీ రైతులకు జారీ చేసిన ఆదేశాలను రద్దు చేయాలని కోరుతూ మంత్రికి విన్నవించిన నేపథ్యంలో శనివారం స్థానిక ఎమ్మెల్యేను పౌల్ట్రీ నాయకులు కలిశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా కలుసుకుని తమ సమస్యల పట్ల ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం హర్షనీయమని వారితో అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న విధానాన్ని అనుసరిస్తూ పాతబాకిలను పూర్తిగా రద్దు చేయమని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరడం పట్ల అభినందించారు. రైతాంగం సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని తమకు ఉపశమనం కల్పిస్తే ప్రతి ఒక్కరికి ఎంతో గొప్ప మేలు చేస్తుందని వారు అన్నారు. చటాన్ పల్లి మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి పౌల్ట్రి రెట్కతులు కాపారామారావు, మదమంచి ఆనందరావు, వెంకట్ నారాయణ, మన్నవ సాంబశివరావు, అర్జున్ రెడ్డి పాల్గొన్నారు.



## పొమాల్‌పల్లిలో అనారోగ్యంతో చనిపోయిన ఇద్దరీ కుటుంబాలకు పదివేలు ఆర్థిక సహాయం అందజేత

**జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి 5000/-**

**పొమాల్ పల్లి కాంగ్రెస్ కమిటీ 5000/-**

షాద్ నగర్ /వాయిస్ టుడే /మే 18: కేశంపేట మండల పరిధిలోని పొమాల్ పల్లి గ్రామం లో ఇటీవల మరణించిన బావండ్ల జంగమ్మ,మరియు నిదురం భారతమ్మ ఇద్దరు అనారోగ్యంతో కొన్ని రోజులుగా బాధపడుతూ చనిపోయ్యారు. విషయం తెలుసుకున్న పోమల్ పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇరువురి కుటుంబాలకు ఆర్థిక సహాయంగా పొమాల్ పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ తరుపున తాజా మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్,డిప్యూటీ సర్పంచ్ అనుమగల్ల రమేష్, మరియు,రాం చెంద్రరెడ్డి,ముత్యాల్ రెడ్డి,కర్ణకోట శ్రీనివాసులు కలిసి వారి కుటుంబాలను పరా మర్శించి వారి కుటుంబాలకు ఒకొక్కరి కుటుంబానికి 5000/- సహాయం చేశారు.



## ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

కామారెడ్డి బ్యూరో మే 18 వాయిస్ టుడే: శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రం లోని రెండ వ రోజు ఉదయం నుండి ఆలయంలో పూజలు ప్రారంభమయ్యాయి, వీక్లీ మార్కెట్ నుండి కళాశాలతో ర్యాలీగా మహిళలు, భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ గుప్తా, ప్రధాన కార్యదర్శి మొగిలిపల్లి భూమేష్ గుప్తా, కోశాధికారి నరేంద్ర గుప్తా, ఆధ్వర్యంలో పట్టణంలోని 34 సంఘాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మూడు వేలకు పైగా భక్తులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## దుద్దెనపల్లిలో ఘనంగా పెద్దమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

### అమ్మవారికి పెద్ద ఎత్తున బోనమెత్తిన ముదిరాజులు




సైదాపూర్:(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలోని ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ముదిరాజులు శనివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు కుర్జి శ్రీనివాస్ స్వామి,శ్రీహరిహర పీఠం వ్యవస్థాపకులు కుర్జీ ఆదిశేష వర్ధనస్వామి ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అమ్మవారికి నవ కలశ స్థాపన,అభిషేక కార్యక్రమంను పెద్ద ఎత్తున నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగా పండాలని,గొడ్డు గోదా సల్లంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.భవిష్యత్తులో మరింత ఐక్యతగా ఉండి అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పెసరి సంపత్, ఉపాధ్యక్షుడు గుల్ల రమేష్,కార్యదర్శి కుందేళ్ళ సమ్మయ్య,కుల పెద్ద మనిషి గుళ్ళ వెంకటయ్య,గుళ్ళ శ్రీనివాస్,పొన్నం వెంకటయ్య, రొయ్యల జనార్దన్, బొల్లి శ్రీనివాస్, నీల కృష్ణా, నీల శ్రీనివాస్,పర్శవేని విజయ్ కుమార్,బొల్లి నరేష్,బొల్లి సురేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడాకారిణికి బికెఆర్ ఫౌండేషన్ చేయూత

మక్తల్ మే 18 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్, మే18(ప్రభన్యూస్) క్రీడల్లో ప్రతిభను చాటుతున్న ఓ గ్రామీణ క్రీడాకారిణి ఆర్థిక పరిస్థితుల కారణంగా క్రీడల్లో పాల్గొనేందుకు ఇబ్బందులు పడుతున్న సమయంలో మేమున్నామంటూ బికెఆర్ ఫౌండేషన్ ముందుకొచ్చి ఆ నిరుపేద గ్రామీణ క్రీడాకారిణికి చేయూతనందించింది.

మక్తల్ మండలం జక్లేర్ గ్రామానికి చెందిన శ్రీలత అనే అమ్మాయి జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడల్లో రాణిస్తోంది.లక్ష ఫుట్బాల్ ఫౌండేషన్ ద్వారా జిల్లా కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తోంది. అయితే ఫుట్బాల్ క్రీడల్లో ప్రొఫెషనల్ కోచ్ గా శిక్షణ పొందనుంది. సందర్భంగా శనివారం ఆ అమ్మాయిని అభినందిస్తూ శిక్షణలో పాల్గొనేందుకు అయ్యే ఖర్చు, ఫీజు మొత్తాన్ని బికేఆర్ ఫౌండేషన్ తరపున, బి.కే.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నేత గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి తరపున వారి తల్లిదండ్రులు గవినోళ్ళ సాయి రెడ్డి కమలమ్మ దంపతుల చేతుల మీదుగా అందించారు. సహాయం అందించిన బి.కే.ఆర్ ఫౌండేషన్ వారిని జక్లేర్ గ్రామస్తులు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన మక్తల్ ప్రాంతం నుండి ఇలాంటి మట్టిలో మాణిక్యాలకి తన వంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని తెలియజేశారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఎందరో ఉన్నప్పటికీ ఆయా క్రీడాకారుల కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనలేక పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం .ఆర్థిక పరిస్థితులే అడ్డంకిగా మారిన సమయంలో ప్రతిభ ఉండి వారు రాణించి తగిన గుర్తింపు పొందలేకపోతున్నారని అన్నారు. అలాంటి నిరుపేద క్రీడాకారులకు బి కే ఆర్ ఫౌండేషన్ ద్వారా తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు .ఏ క్రీడల్లో అయినా ఎక్కడైనా ఎంతమంది క్రీడాకారులైనప్పటికీ జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొనే క్రీడాకారులకు తమ ఫౌండేషన్ ద్వారా పూర్తి అండగా ఉండి సహకరిస్తామని ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ క్రీడాకారులను క్రీడలను ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడాకారిణి శ్రీలత ఈనెల 26 నుండి 30 వరకు భువనగిరి లో జరగనున్న ప్రొఫెషనల్ శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న సందర్భంగా ఆయన అమ్మాయిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ తమ ఫౌండేషన్ ద్వారా పూర్తి అండగా ఉంటామని భరోసా కల్పించారు.



జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడాకారిణి శ్రీలతకు ఆర్థిక సహాయం అందజేస్తున్న బీకేఆర్ ఫౌండేషన్ సభ్యులు



## వెజిటేబుల్స్,ఫ్రూట్స్ షాప్‌ను సద్వినిగం చేసుకోవాలి

**షాప్ ప్రారంభోత్సవంలో తాజామాజీ సర్పంచ్ కొండ గణేష్**

**షాప్ ఏర్పాటుతో హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

సైదాపూర్: (వాయిస్ టుడే )వెజిటేబుల్స్, ఫ్రూట్స్ షాప్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాజామాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గణేష్ పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా సైదాపూర్ వేనక్కేపల్లి పెట్రోల్ పంపు ఎదురుగా బోయిని శ్రీనివాస్ లతా దంపతులు ఏర్పాటుచేసిన వెజిటేబుల్స్,ఫ్రూట్స్ షాప్ ను కొండ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కొండ గణేష్ మాట్లాడుతూ గతంలో ఫ్రూట్స్ కావాలంటే హుజురాబాద్, హుస్నాబాద్,కరీంనగర్ తదితర ప్రాంతాలకు వెళ్లి కొనుక్కోవలసిన పరిస్థితి ఉండేదని,ఇప్పుడు మన దగ్గరలోనే వెజిటేబుల్ షాప్ ను ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు.వెజిటేబుల్స్, ఫ్రూట్స్ షాపును ఏర్పాటు చేసిన బోయిని శ్రీనివాస్ లతా దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను, పండ్లను విక్రయించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ కౌడగాని మోహన్ రావు, బొమ్మగాని రాజు గౌడ్, సైదాపూర్ మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పున్నం రామ్మూర్తి,గౌరవ అధ్యక్షులు దూకిడి తిరుపతి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొత్త మధుసూదన్ రెడ్డి,గడ్డం శేఖర్, అందే అనిల్, మాజీ వార్డు సభ్యులు కాలువల సాగర్, గాదపాక కార్తీక్,మోలుగురి రాజు, కల్వల ప్రశాంత్,భవన నిర్మాణ సంఘం సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బైకు టాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మే 18: నవాబుపేట మండల కేంద్రం నుంచి మండల పరిధిలోని గురుకుంట గ్రామానికి వెళ్లే దారిలో శనివారం మోటార్ సైక్లిస్ట్ ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను అతి వేగంగా వెళ్లి ఢీకొట్టి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. ఏపీ 28 ఎహెచ్ 5077 నంబర్ గల మోటార్ సైకిల్ పై వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తి తన ముందు వెళ్తున్న కారును అతివేగంగా ఓవర్టేక్ చేసి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను ఢీకొట్టి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. మృతదేహం రక్తపు మడుగులో కూరుకుపోయింది. కుడి చేయి దేహం నుంచి విడిపోయి అల్లంత దూరాన పడింది. మృతుడు రాజాపూర్ మండల పరిధిలోని పరిసర గ్రామాలకు చెందిన వాడై ఉంటాడని భావిస్తున్నారు. సంఘటన జరిగిన విషయం తెలిసిన వెంటనే పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ నరేష్ చంద్ర ఆధ్వర్యంలో కృషి వైద్య ఉద్యోగస్తులందరూ కలిసి ఆస్పత్రి ఆవరణ లోపల చెత్తాచెదారం స్వచ్ఛందంగా తొలగించి, చెట్లకు నీళ్లు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలమ్మ, రాములు బీచ్పల్లి గౌడ్, కళమ్మ, రాఘవేందర్, శరభ లింగం ,అవినాష్, వినోద్ జగదీష్, నరేష్ శకుంతల ,రజిత మరియు ఆశా కార్యకర్తలు నిర్మల, మాధవి, చంద్రమ్మ, వరలక్ష్మి ,పద్మ ,లక్ష్మమ్మ పాల్గొన్నారు.



## ఎఫ్ సెట్‌లో సిఓఈ విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

**62 మందికి గాను 60మంది క్వాలిఫై**

**అభినందించిన ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 18 2024 (వాయిస్ టుడే) : 18వ తేదీన ప్రకటించిన ఎంసెట్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ (సిఓఈ) విద్యార్థులు ఉత్తమంగా రాణించారు. బైపీసీ విభాగంలో 24 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 23 మంది క్వాలిఫై అయ్యారు. వీరిలో జుమిడి ప్రణయ్ 4885 వ ర్యాంకుతో టాపర్ గా నిలవగా యమ్ శివకృష్ణ 7123, యార్కర్ నికిత్ 17928, గోమాస అఖిల్ 18578 స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపల్ ఐనాల సైదులు తెలిపారు. అదేవిధంగా ఎంపీసీ విభాగంలో 38 మంది పరీక్షకు హాజరు కాగా 37 మంది క్వాలిఫై అయ్యారు .వీరిలో వెలుతురు అఖిల్ 17133 ర్యాంకుతో కళాశాల టాపర్ గా నిలిచినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి ఫోన్ చేసి విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఐనాల సైదులు తోపాటుగా అధ్యాపకులు పిన్నింటి కిరణ్ , శ్రీరామ వర్మ, మిట్ట రమేష్, చంద లక్ష్మీనారాయణ, శోభ,కట్ల రవీందర్, అనుముల అనిరుద్, ఆకినేపల్లి రాజేష్, సుంకరి అర్జున్, ఎండి లతీఫ్, సిబ్బంది అభినందనలు తెలిపారు.



## ఈనాడు లక్ష్య అథ్లెటిక్స్ సెంటర్‌ను సందర్శించిన SGF సెక్రటరీ నర్సిములు

మక్తల్ మే 18 వాయిస్ టుడే ప్రతినిధి: సమ్మర్‌లో విద్యార్థులకు ఉచితంగా ప్రతి సంవత్సరం కూడా ప్రభుత్వం తరపున ఈ సమ్మర్ క్యాంప్స్ నిర్వహిస్తున్నామని స్కూల్ గేమ్స్ సెక్రటరీ నర్సిములు తెలిపారు. మక్తల్ పట్టణంలో కోచ్ జగదీష్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ శిబిరంను పరిశీలించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం రెండు గంటలపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని.. ఈ అవకాశంను పట్టణ ప్రాంత విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమం లో సమ్మర్ క్యాంపు అధికారి సాయినాథ్ , సీనియర్ PET వెంకటేష్ , కోచ్ జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.



## వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 18 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మహ్మద్ ఖాసీం బస్తీలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆరాధన మహోత్సవాలను బెల్లంపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. కాలజ్ఞాన రచయిత,కులాతీత, సమాజ నిర్మాత, ఆత్మజ్ఞాన ప్రధాత, సంఘ సంస్కర్త, మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధన మహోత్సవం నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని, ప్రస్తుత సమాజం స్వామి చూపిన మార్గంలో నడిచి సమాజ నిర్మాణంలో భాద్యత వహించాలని ఆలయ పురోహితులు చెన్నోజు గణేశాచార్యులు తెలిపరు.ఈ యజ్ఞ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గడ్డం చంద్రమౌళి, శారద దంపతులు పూజలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు.



## స్వీట్ హెూమ్స్ ను తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ శిరీష

కామారెడ్డి బ్యూరో మే 18 వాయిస్ టుడే: కామారెడ్డి పట్టణంలోని వివిధ ప్రధాన రహదారిలో ఉన్నటువంటి స్వీట్ హెూమ్స్ ను ఫుడ్ సేఫ్టీ అధికారి సునీత శనివారం నాడు ఆకస్మికంగా తనకి చేశారు. అక్కడ ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిసరాలను, వస్తు సామాగ్రిని, ప్యాక్డ్ మెటీరియల్స్ యొక్క ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించి పెనాల్టీలు విధించారు. అక్కడ వివిధ రకాల వస్తువుల శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని ల్యాబ్ కు టెస్టింగ్ కొరకు పంపారు. ఈ తనిఖీలో ఫుడ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ శిరీష మున్సిపల్ సానిటరీఇన్స్పెక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

## ప్రమాదాలకు కారణమవుతున్న మార్బుల్స్ దుకాణాలు

**జాతీయ రహదారికి సమీపంలో మార్బుల్స్ ఏర్పాటు**

**ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 18 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పెద్దనపల్లి ఏరియా జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న మార్బుల్స్ దుకాణాల వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ రహదారిపై వరుసగా రెండు నుంచి మూడు మార్బుల్ దుకాణాలు ఉండగా వారి దుకాణానికి సంబంధించిన మార్బుల్స్ ను నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారికి అతి సమీపంలో పెడుతుండడంతో వచ్చి పోయే వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పెద్ద వాహనాలు వచ్చినప్పుడు రోడ్డు దిగే పరిస్థితి ఏర్పడితే మార్బుల్స్ కు తాకి ప్రమాదాలకు గురై అవకాశం ఉంది. దుకాణ పరిధి దాటి మార్బుల్స్ పెట్టే అవకాశం లేనప్పటికీ, దుకాణ యజమానులు నిబంధనలు ఉల్లంఘించి మార్బుల్స్ ఏర్పాటు చేయడంతో గత రెండు రోజుల క్రితం ఒక ద్విచక్ర వాహనదారుడికి ప్రమాదం చోటుచేసుకుని తీవ్ర గాయాలపాలు అయ్యాడు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే మరి కొంతమంది ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, కాబట్టి సంబంధిత అధికారులు స్పందించి వెంటనే జాతీయ రహదారిని ఆనుకొని దుకాణదారులు పెడుతున్న మార్బుల్స్ వెంటనే తొలగించి, ప్రమాదానికి కారణమైన దుకాణ యజమానిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## ధాన్యం మిల్లర్లకు తరలించే బాధ్యత ఆర్డీవోలు, తాసిల్దార్ లు బాధ్యులు

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి బ్యూరో మే 18 వాయిస్ టుడే: అకాల వర్షాలు పడుతున్నందున తహసీల్దారులు, ఆర్డీవోలు కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని, త్వరితగతిన ధాన్యం మిల్లులకు తరలించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కోమలంచ, నిజాంసాగర్, మహమ్మద్ నగర్, లింగంపేట తదితర ప్రాంతాలలో వర్షాలు పడుతున్నాయని అన్నారు. తాసిల్దారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ప్రతిరోజు చర్చిస్తూ లారీలు ఏర్పాటుచేసి మిల్లులకు ధాన్యం తరలించాలని తెలిపారు. ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని, వారికి మనో ధైర్యం కల్పించాలని సూచించారు. సహకార సంఘాల అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద కావలసిన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.దాన్యం తడువకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఆర్డీవోలు, తహసిల్దార్లు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలు లేకుండా చూడాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో ముత్యాల తలంబ్రాలు పంపిణీ

### అందుకున్న జగదేవపూర్ గ్రామస్తులు

వాయిస్ టుడే మే 19 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) భద్రాచలం దేవస్థానం గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి 100 కిలోల ముత్యాల తలంబ్రాలు ఆందించారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు వందలాది భక్తులకు భద్రాచల ముత్యాల తలంబ్రాల పవిత్రత గురించి తెలియజేసి అందించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల సీతారాముల కళ్యాణానికి జగదేవపూర్ గ్రామంతో పాటు తెలంగాల రాష్ట్ర వ్యాప్తంగా 150 కిలోల గోటి తలంబ్రాలు అందించామన్నారు. ఈ గోటి తలంబ్రాలలో పాల్గొన్న భక్తులందరికి రామకోటి సంస్థ అందించనున్నాదని తెలిపారు. రామకోటి సంస్థ గత 25 సంవత్సరాల నుండి చేస్తున్న సేవలను గుర్తించి అందించినవే ఈ ముత్యాల తలంబ్రాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిగుళ్లపల్లి వెంకటేశం, చంద్ర శేఖర్,కుకుటం కొండలు, మరిపడిగే వెంకటేశం, పెద్ది శంకర్, మరిపడిగే రామకిష్ణ, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.





# జూన్ 9న నిర్వహించు గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలి

## తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి



కామారెడ్డి బ్యూరో మే 18 వాయిస్ టుడే: జూన్ 9న నిర్వహించు గ్రూప్– 1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ లను, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 9న నిర్వహించు గ్రూప్ –1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ సింధు శర్మ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూలి రాష్ట్ర ప్రభుత్వం 563 గ్రూప్– 1 పోస్టులకు ఫిబ్రవరి లో నోటిఫికేషన్ విడుదల చేసిందని, జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీ నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు దాదాపు 4లక్షల పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలని అన్నారు. గ్రూప్– 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో గతంలో రెండు సార్లు పొరపాట్లు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రూప్ –1 పరీక్షలు సజావుగా నిర్వహించే దిశగా కలెక్టర్ లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా, అదనపు కలెక్టర్ లను అదనపు కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమిస్తున్నామని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సంబంధిత అభ్యర్థులకు సరిపడా అవసరమైన మేర వసతులు కల్పించాలని, ఫర్నిచర్ టాయిలెట్స్, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు.

పరీక్షా కేంద్రంలోకి వచ్చే మహిళా, పురుష అభ్యర్థులను తనిఖీ చేయుటకు పోలీస్ శాఖ ద్వారా తగిన ఏర్పాట్లు చేయాలనీ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజూ ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయో మెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9–00 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందుగా వచ్చే విధంగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థతుల్లో 10–00 తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రశ్నపత్రాల తరలింపు పోలీసుల పర్యవేక్షణలో జరగాలని, ప్రతి అంశం సీసీ కెమెరాలు రికార్డు అయ్యే విధంగా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. జిల్లాలలోని పరీక్ష కేంద్రాలకు ఇంచార్జ్ లను నియమించాలని, జిల్లా అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ సిద్ధం చేయాలని, పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్ లకు సూచించారు. అభ్యర్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆ రోడ్డులలో నడిపే విధంగా ఆర్టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పత్రాల తరలింపు సమయంలో పోలీస్ బందోబస్తు ఉండాలని, ప్రశ్న పత్రాల, ఓ.ఎం.ఆర్ షీట్ లో భద్రతకు స్ట్రాంగ్ రూం లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో 4792 మంది అభ్యర్థుల కోసం 12 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, బయోమెట్రిక్ యంత్రాలు 1 రోజు ముందు జిల్లా కు వస్తే పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.



## "కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌కి మెమోరాండంను ఇచ్చిన సీఎంఓఏఐ కొత్తగూడెం ఏరియా కమిటీ సభ్యులు"

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 18) శుక్రవారం న ఎస్.టి.పి.పి ఇంజనీర్ కిరిటీ ఎస్‌ఈ (ఈ& ఎం) పని ఒత్తిడి విజిలెన్స్ అధికారుల ఎంక్వయిరీ వలన మరణించినట్లు నోటీసు రాసి చనిపోవడం జరిగిందని, అధికారుల సంఘం తరఫున దీనిని వారు తీవ్రంగా భావిస్తున్నట్లుగా సరైన వసతులు లేకున్నా కూడా, సంస్థ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అధికారుల పరిస్థితిని అర్థం చేసుకోకుండా చేస్తున్న అనాలోచిత చర్యల వలన అధికారుల ఆత్మవిశ్వాసం దెబ్బతిని సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలియజేస్తూ వెంటనే ఈ విషయంపై విచారణ జరిపి తప్పు చేసిన వారిపై తగ్గు చర్యలు తీసుకోవలసినదిగా అలాగే సుదీర్ఘకాలంగా విజిలెన్స్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న వారిని బదిలీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ కమిటీ సభ్యులు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు శనివారం న మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం స్పందిస్తూ మరణించిన కిరీటి, ఎస్‌ఈ (ఈ & ఎం), ఎస్.టి.పి.పి ఆత్మ శాంతించాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. అలాగే ఉద్యోగులు అధికారులందరూ కూడా మనో ధైర్యాన్ని కోల్పోకూడదని శనికావేశంలో అనుచిత నిర్ణయాలు తీసుకోకూడదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ మెమోరాండంను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సీఎంఓఎఐ జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు, జాయింట్ సెక్రెటరీ ప్రదీప్, బీఈసీ సభ్యులు కె.సుమలత, యాదగిరి కొత్తగూడెం ఏరియా సీఎంఓఎఐ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ న్యాయవాదులందరికీ వర్తింప చేయాలి

### ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ డిమాండ్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే18) మే నెలతో కాలపరిమితి తీరబోతున్న అడ్వకేట్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీని 2019 సంవత్సరం తరువాత వృత్తిలోకి వచ్చిన యువ న్యాయవాదులకు కూడా వర్తింప చేసి హెల్త్ కార్డులు జారీ చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏ.ఐ.ఎల్.యు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏ.ఐ.ఎల్.యు ప్రతినిధి బృందం శనివారం నాడు న్యాయ శాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి ని రాష్ట్ర సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలుసుకుని వినతి పత్రం సమర్పించారు. 2024–2025 సంవత్సరానికి కొత్త గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీకి న్యాయవాదుల జాబితాను సరిచేయాలని, చనిపోయిన న్యాయవాదుల పేర్లు తొలగించాలని, ప్రస్తుత జాబితాలో లేని యువ న్యాయవాదుల పేర్లు చేర్చాలని వినతి పత్రంలో కోరారు. తెలంగాణ బార్ కౌన్సిల్ నుండి మొత్తం సమాచారం తెప్పించుకుని, బార్ అసోసియేషన్లతో సమన్వయంతో జాబితా తయారు చేయాలని వినతి పత్రంలో కోరారు. వయో పరిమితి విధించకుండా న్యాయవాదులందరికీ భీమా సౌకర్యం వర్తింప చేయాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ నుండి, న్యాయవాదులకు, వారి కుటుంబ సభ్యులకు, వైద్య ఖర్చుల నిమిత్తం జారీ చేస్తున్న గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీని రెండు లక్షల నుండి ఐదు లక్షల రూపాయలకు పెంచాలని కోరారు. వివిధ ప్రాంతాల న్యాయవాదులు తక్షణ నగదు రహిత చికిత్సను పొందేందుకు సహాయపడే నెట్వర్క్ ఆసుపత్రుల జాబితాలో అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్లో ఉన్న మరికొన్ని ఆసుపత్రులను జోడించాలని కోరారు. న్యాయవాదుల తల్లిదండ్రులకు కూడా భీమా కవరేజీని విస్తరింప చేయాలని కోరారు. ప్రసూతి ఖర్చులు కూడా పాలసిలో చేర్చాలని వినతి పత్రంలో కోరారు. ప్రతినిధి బృందంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏ.ఐ.ఎల్.యు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు జి.విద్యాసాగర్, అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, కోశాధికారి ఇ. వేణుగోపాల్, ఉపాధ్యక్షురాలు చందాల శైలజ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏడునూతల శ్రీనివాసరావు, మీసాల వెంకటేశ్వర్లు, రమేష్ కుమార్ మక్కడ్, పి. కిషన్ రావు, ఎం. శంకరయ్య, వై.మంజులత ఉన్నారు.



## మల్లన్న స్వామి జాతరకు కేసీఆర్‌ని కలిసి ఆహ్వానించిన గ్రామస్తులు

వాయిస్ టుడే మే 19( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొట్టాల గ్రామంలో గ్రామ ప్రజలు ఎంతో ప్రసిద్ధిగాంచిన మల్లన్న స్వామి ఉత్సవాలు ఈనెల 20 వ తేదీన నిర్వహించనున్నారు. మల్లన్న స్వామి జాతర ఉత్సవాలకు గులాబీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచ్చేయవలసినదిగా కొట్టాల తాజా మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ గ్రామస్తులతో కలిసి మర్కుక్ మండలం ఎరవల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. మల్లన్న స్వామి జాతరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు. ములుగు మండలంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన మల్లన్న స్వామి జాతరకు భారీ ఏర్పాట్లు చేయడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, కొట్టాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం: శనివారం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, డి ఆర్ డి ఓ, డి సి ఓ, డిడి ట్రైబల్ వెల్ఫేర్, సీఈవో జడ్పీ, ఈఈ లు, డి ఈ లు, ఏఈలు, మండల నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ మరియు మున్సిపల్ కమిషనర్లతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపడుతున్న పాఠశాలల మరమ్మత్తులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా మొత్తం 862 పాఠశాలలో మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలలో చేపడుతున్న మరమ్మత్తులు అన్ని నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపడుతున్న మరమ్మత్తులన్నిటిని ఎంపీడీవోలు, ఎంఈఓ లు పర్యవేక్షించాలని ఆమె అన్నారు. వేసవి సెలవులు ముగిసి తిరిగి పాఠశాలలు ప్రారంభించే నాటికల్లా అన్ని పనులు పూర్తి కావాలని ఎంపీడీవో లను ఎం ఈ ఓ లను ఆమె ఆదేశించారు. మిగిలిన మరమ్మత్తుల పనులు అన్నిటికీ సోమవారం సాయంత్రంలోగా ఎస్టిమేషన్లను అందజేయాలని డి ఈ లు, ఏ ఈ లను ఆదేశించారు.




## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 18) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు లో జూన్ 8న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్ అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాదులతొ జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పోలీస్ స్టేషన్స్ వారిగా పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కాంపౌండ్ కేసులు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్, ఇ –పెట్టి చాలన్ కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.రామారావు, మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.శివ నాయక్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, పి పీలు పోసాని రాధాకృష్ణమూర్తి, నాగిరెడ్డి, ఎక్సైజ్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, ఇన్సూరెన్స్ కంపెనీ కి సంబంధించి సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, బండారుపల్లి గంగాధర్, అంబటి రమేష్, ఏవో మోహన్ దాస్ పాల్గొన్నారు.

## టిఎస్ స్థానంలో టిజిగా మార్చాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 18) పి ఎస్ యు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఏజెన్సీలు పేర్లలో టిఎస్ బదులుగా టిజి గా మార్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన అనుమతులు రాగా, తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్ కు బదులుగా టీజీని వినియోగించేందుకు అనుమతి జారి చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్ యులు, ఏజెన్సీల పేర్ల ముందు టిఎస్ కు బదులు టిజి గా మార్చాలని ఆదేశించారు. ఉదాహరణకు టీఎస్ఎన్పిడిసిఎల్ పేరును ఇక నుండి టిజిఎన్పిడిసిఎల్ గాను, టీఎస్ఆర్టీసీ పేరును టిజిఆర్టీసీగా మార్చాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు శనివారం సర్క్యులర్ జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని ఆమె సూచించారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని ఆమె పేర్కొన్నారు. శాఖలు ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్ కు బదులుగా టీజీని ముద్రించాలని ఆయన సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.


# వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు




వాయిస్ టుడే మే 19 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలలో భాగంగా వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య శేఖర్ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ 8 గంటలకు గోపూజ 10 గంటలకి 108 కలశాలతో అమ్మవారికి అభిషేకం 11 గంటలకు కుంకుమార్చన అమ్మవారి పారాయణం ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాలతో పాటు వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ నూతనంగా ఏర్పాటు చేయబడిన వాసవి క్లబ్ యూత్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మరియు వాసవి క్లబ్ వనిత గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రమాణ స్వీకార చేయబడినది. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు తుంకుంట నర్సరెడ్డి హాజరయ్యారు గోల్డెన్ కె సి జి ఎఫ్ మలే యోగేశ్వరరావు , గోల్డెన్ కె సి జిఎఫ్ గంప శ్రీనివాస్ గవర్నర్ భానూరి నరసింహులు , కాసం నవీన్,మంకాల శ్రీనివాస్ , తొడుపునూరి కృష్ణవేణి గంప కృష్ణమూర్తి ఇరుకుల ప్రదీప్ బుజ్జా మురళీధర్,పుల్లూరు శివకుమార్,మంచాల శ్రీనివాస్ , నేతి వేణు కుమార్ సిద్ధి బిక్షపతి అత్తిలి లక్ష్మయ్య,నంగునూరు సత్యనారాయణ అత్తిలి శ్రీనివాస్,గోలి సంతోష్,రావి కంటి చంద్రశేఖర్ ఉప్పల మెట్టయ్య , మరుమాముల ఓంకారం , ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్ కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం , కైలాస ప్రశాంత్ ఉమేష్ వాసవి క్లబ్ యూత్ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన జిల్లా ప్రసాద్,ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్,కోశాధికారి కాపర్తి సంతోష్ వాసవి క్లబ్ వనిత అధ్యక్షులుగా మరియాల అనిత ప్రధాన కార్యదర్శిగా తేరాల పద్మ కోశాధికారిగా మహంకాల చంద్రకళ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
ఆదివారం, 19 మే, 2024

# ఆయన ఉచ్ఛ్వాసం కవనం



దిగ్గజ సినీ గీతరచయిత పద్మశ్రీ స్వర్గీయ సిరివెన్నెల సీతారామశాస్త్రికి నివాళిగా రూపొందిన కార్యక్రమం 'నా ఉచ్ఛ్వాసం కవనం'. శృతిలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఓ ప్రముఖ టీవీ ఛానల్‌లో ప్రతి ఆదివారం ఉదయం 9.30 నిమిషాలకు ప్రసారం కానుంది. ఈ సందర్భంగా ప్రోగ్రాం కర్టన్‌రైజర్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. శృతిలయ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీరామ్ చెరువు మాట్లాడుతూ 'సిరివెన్నెలగారి దగ్గరకు ఎవరెళ్లినా ముందు తన పాట ఒకటి పాడి వినిపిస్తుండేవారు. ఓసారి మేం వెళ్లాం. మాకు కొన్ని పాటలు వినిపించారు.

అవి హిట్ సాంగ్స్ కావు. కానీ సాహిత్యపరంగా ఎంతో విలువైన పాటలు. ఆ పాటలు, అవి రాయడానికి శాస్త్రిగారు చేసిన కృషి తెలుసుకున్న తర్వాత, ఆ విషయాలు అందరికీ తెలియజేయాలనే ఆలోచన కలిగింది. అలా మొదలైందే 'సిరివెన్నెల అంతరంగం' కార్యక్రమం. అప్పట్లో ఆ కార్యక్రమాన్ని మూడు ఎపిసోడ్స్‌గా చేద్దాం అనుకున్నాం. 13 ఎపిసోడ్స్ అయ్యింది. వాటికి బహుళ ప్రచారంలోకి తెద్దామనుకుంటే సిరివెన్నెలగారు ఆసక్తి చూపలేదు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆయన పరమపదించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ సహకారంతో ఇప్పుడు ఆ కార్యక్రమాన్ని జనంలోకి తెస్తున్నాం. దానికి రూపమే 'నా ఉచ్ఛ్వాసం కవనం'.' అని తెలిపారు. ఏ సినిమా మొదలుపెట్టినా పాటలకోసం సిరివెన్నెలగారినే కలిసేవాడ్ననీ, ఆయన లేకపోవడంవల్ల అనాథగా మారిన భావన కలుగుతుందని దర్శకుడు కృష్ణవంశీ భావోద్వేగానికి లోనయ్యారు. ఇంకా సిరివెన్నెల సోదరుడు శ్రీరామశాస్త్రి, గాయకుడు పార్థసారథి, డాక్టర్ గురవారెడ్డి, జర్నలిస్ట్ ప్రభు కూడా మాట్లాడారు.



# సిద్ధార్థ్ 40వ చిత్రం

తెలుగు, తమిళ భాషల్లో మంచి నటుడుగా గుర్తింపు పొందిన సిద్దార్థ్ తన తాజా చిత్రం వివరాలు వెల్లడించారు. ఇది ఆయనకు 40వ చిత్రం కావడం విశేషం. తెలుగు, తమిళ భాషల్లో రూపుదిద్దుకొనే ఈ చిత్రానికి శ్రీగణేశ్ దర్శకత్వం వహించనున్నారు. అరుణ్ విశ్వ నిర్మాత. ఈ సినిమా గురించి సిద్ధార్థ్ మాట్లాడుతూ 'ఈ మధ్య నేను చాలా కథలు విన్నా. శ్రీగణేశ్ చెప్పిన కథ బాగా నచ్చింది. మంచి నిర్మాత అరుణ్ విశ్వతో పని చేయడం ఆనందంగా ఉంది' అన్నారు. 'నేను స్క్రిప్ట్ మీద వర్క్ చేస్తున్నప్పుడు యూత్‌తో పాటు పరిణితి కలిగిన నటుడు కావాలనుకున్నాను. అప్పుడే సిద్దార్థ్ గుర్తుకు వచ్చారు. ఆయన కథ విని మెచ్చుకుని, కొన్ని సూచనలు కూడా ఇచ్చారు' అని దర్శకుడు గణేశ్ చెప్పారు.

# హిట్ లిస్ట్‌లో ఏముంది?



తమిళ దర్శకుడు విక్రమన్ తనయుడు విజయ్ కనిష్క హీరోగా నటిస్తున్న చిత్రం 'హిట్ లిస్ట్'. సూర్య కతిర్ కాకల్లార్, కార్తికేయన్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం టీజర్‌ను తమిళ హీరో సూర్య శుక్రవారం విడుదల చేశారు. ప్రస్తుతం ప్రేక్షకులు క్రైమ్, సస్పెన్స్ జానర్ చిత్రాలను ఎక్కువగా ఆదరిస్తున్నారనీ, అదే జానర్‌లో వస్తున్న ఈ సినిమా కూడా అందరినీ అలరిస్తుందనీ నిర్మాతలు ధీమా వ్యక్తం చేశారు. శరత్‌కుమార్, సముద్రఖని, గౌతమ్ వాసుదేవ మీనన్, సితార తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో శ్రీనివాసా స్క్రీన్స్, బెక్కం ప్రొడక్షన్స్ సంస్థలు విడుదల చేస్తున్నాయి.

# ఎప్పటికైనా శ్రీదేవి రేంజ్‌కు వెళ్లాలి..

## మనసులో మాట బయటపెట్టిన రాధిక



'మెహబూబా' అంటూ తెలుగు ప్రేక్షకులను పలకరించింది. 'డీజే టిల్లు' లవర్‌గా యువత గుండెల్లో చోటు దక్కించుకుంది నేహా శెట్టి. టిల్లు బతుకును బర్బాత్ చేసిన రాధికగా మరోమారు 'టిల్లు స్క్వేర్'లో గెస్ట్ రోల్‌లో తళుక్కుమన్నది. త్వరలోనే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'తో కలిసి మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానున్నది ఈ కన్నడ కుట్టి. పొట్టి డ్రెస్సుల్లో అందాలు ఆరబోస్తేనేమి, నిండైన దుస్తులతో గుండెల్లో దూరితేనేమి.. టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకుపోతున్నది. ఓ వైపు గ్లామర్ డోస్ పెంచేసి, రొమాన్స్‌తో మత్తెక్కించేస్తూనే మరోవైపు లంగావోణీలో అచ్చతెలుగు ఆడపిల్లను మరిపిస్తున్న ఈ బ్యూటీ చెప్పిన కబుర్లు..

నటిగా ప్రేక్షకులను మెప్పించే పాత్రలే చేయాలనుకుంటా. కథ నచ్చితేనే ఒప్పుకొంటాను. కథకు సరిపోయేలా నటించడానికి వంద శాతం కృషి చేస్తాను. నా పాత్ర ప్రాధాన్యం, కథ మాత్రమే నాకు ముఖ్యం. మిగతా విషయాలేవీ పట్టించుకోను. ఒకసారి కథ ఓకే చేస్తే స్క్రిప్ట్‌కు అనుగుణంగా నన్ను నేను మలుచుకుంటా.

చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే ఇష్టం. నాలుగో తరగతి నుంచే ప్రకటనల్లో నటించడం మొదలుపెట్టా. కాలేజీలో చదువుకుంటూనే మోడలింగ్ చేసేదాన్ని. 'మిస్ మంగుళూరు-2014' కిరీటాన్ని దక్కించుకున్నా. ఆ తర్వాత ఏడాదే 'మిస్ సౌత్ ఇండియా' మొదటి రన్నరప్‌గా నిలిచా. వెంటనే 'ముంగారు మలే-2' కన్నడ సినిమాలో అవకాశం వచ్చింది. 'మెహబూబా'తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టా.

ఒక సినిమా హిట్ కాగానే పొంగిపోను. అలాగే ఫ్లాప్ అయితే కుంగిపోను. నన్ను నేను నమ్ముతాను. ఇది ఒక ప్రయాణం. దీంట్లో అనేక ఎత్తుపల్లాలు ఉంటాయి. వాటిని దాటుకుంటూ ముందుకు సాగాలి. డీజే టిల్లు కంటే ముందు చేసిన సినిమాలు అనుకున్నంత ఆడకపోయినా నటిగా నాకొక గుర్తింపునిచ్చాయి. రాధికగా ప్రేక్షకులను మెప్పించేందుకు ఆ సినిమాల్లోని పాత్రలు పునాదిగా మారాయి.

వయసుకు తగినట్లు ఫ్యాషన్ ఫాలో అవుతా. కాలేజీ రోజుల్లో బొట్టు, పెద్ద పెద్ద చెవి కమ్మలు, కుర్తీ, చుడీదార్లే నా ప్రధాన అలంకరణ. ఆ రోజుల్లో మోడ్రన్‌గా కన్నా సంప్రదాయబద్ధంగా కనిపించేందుకే ఎక్కువ ఇష్టపడేదాన్ని. ప్రస్తుతం చీరలే నా మొదటి చాయిస్.

నాకు పాజిటివ్ నేచర్ ఎక్కువ. ఏది జరిగినా మన మంచికే అనుకుంటాను. డీజే టిల్లు తర్వాత నా కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా మారిపోయింది. చాలా అవకాశాలు వచ్చాయి. అయినప్పటికీ ఆచితూచి కథలను ఎంచుకుంటున్నా. 'బెదురులంక', 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వేటికవే భిన్నమైన నేపథ్యంతో రూపొందిన సినిమాలు.

శ్రీదేవి నాకు స్ఫూర్తి. ఆమె గ్లామరస్‌గానూ, నటనతోనూ ప్రేక్షకులను మెప్పించారు. కేవలం గ్లామర్‌తో రాణించాలనుకున్నా, నటనతో మాత్రమే మెప్పించాలనుకున్నా కష్టం. అందుకే నాకు నేను ఎలాంటి రూల్స్ పెట్టుకోలేదు. రెండింటినీ బ్యాలెన్స్ చేయాలనుకుంటున్నా. శ్రీదేవి గారిలా అన్నిరకాల పాత్రల్లో రాణించాలనుకుంటున్నా.

రకరకాల భాషలు నేర్చుకోవడం నా అలవాటు. అమ్మది కూర్గ్, నాన్నది బెంగళూరు దాంతో ఇంట్లో మలయాళం, కన్నడ, స్కూల్లో హిందీ, బయట ఇంగ్లిష్, టాలీవుడ్‌కు వచ్చాక తెలుగు.. ఇలా అన్ని భాషలూ నేర్చుకున్నా. ఇంకా నేర్చుకుంటున్నా. భాష వస్తేనే ప్రేక్షకులను అర్థం చేసుకోగలం.



# ఎలాంటి భర్త కావాలంటే..

అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన జాన్వీకపూర్ వరుస సినిమాలతో బిజీగా ఉంటున్నది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న 'దేవర'లో హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తున్నది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన జాన్వీ ఫస్ట్ లుక్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అంతేకాదు.. హీరో రామ్‌చరణ్, ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాల్లో కూడా హీరోయిన్‌గా ఎంపికయిందీ అభినవ అతిలోక సుందరి.

ప్రస్తుతం 'మిస్టర్ అండ్ మిసెస్ మహీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించడానికి రెడీ అయింది. ఈ సినిమా ప్రమోషన్లలో కాబోయే భర్త ఎలా ఉండాలనే ప్రశ్న ఎదురైంది జాన్వీకి. దానికి ఈ ముద్దుగుమ్మ ఏం చెప్పిందో తెలుసా..? నా కలలను కూడా తన కలలుగా భావించేవాడు భర్తగా కావాలంటూ మనసులో మాటను బయటపెట్టింది జాన్వీ. 'నాకు ఎప్పుడూ అండగా ఉండాలి. నేను సంతోషంగా ఉండేలా చూసుకోవాలి.

నవ్విస్తూ ఉండాలి. నేను ఏడుస్తుంటే పక్కనే ఉండి ధైర్యం చెప్పాలి' అని కాబోయే వాడి గురించి చెప్పుకొచ్చిందీ భామ. తన స్నేహితుడు శిఖర్ పహాడియాతో ఈ బ్యూటీ డేటింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ తిరుమల శ్రీవారిని జంటగా పలుమార్లు దర్శించుకున్నారు. అంతేకాదు, తిరుమలలోనే పెండ్లి చేసుకుంటామని జాన్వీ ఇప్పటికే వెల్లడించింది కూడా.

# కెరీర్‌లో తొలిసారి లేడీ విలన్‌ను

## ఢీకొట్టబోతున్న బాలయ్య



నందమూరి బాలకృష్ణ మళ్లీ యాక్షన్‌లోకి దిగారు. కె.ఎస్.రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న చిత్రానికి సంబంధించిన షూటింగ్‌లో ఆయన పాల్గొంటున్నారని సమాచారం. ఇంకా టైటిల్ ఖరారుగాని ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వినిపిస్తున్నది. ఇందులో శ్రియారెడ్డి ప్రతినాయకురాలిగా నటిస్తున్నదట. ఈ షెడ్యూల్‌లోనే బాలయ్య, శ్రియారెడ్డిలపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారట. ప్రతినాయికగా నటించడంలో శ్రియారెడ్డి దిట్ట. అప్పటి 'పొగరు', మొన్నటి 'సలార్' చిత్రాలే అందుకు నిదర్శనాలు. 'సలార్'లో 'రాధారమా మన్నార్'గా పవర్‌ఫుల్ పాత్ర పోషించి విమర్శకుల ప్రశంసలందుకున్నది శ్రియారెడ్డి, ప్రస్తుతం చేస్తున్న బాలయ్య సినిమాలో కూడా ఆమె పాత్ర ఆ స్థాయిలోనే ఉంటుందని తెలుస్తున్నది. ఇన్నాళ్లూ పవర్‌ఫుల్ విలన్లతో ఢీకొట్టిన బాలయ్య, తొలిసారి లేడీ విలన్‌తో తలతలపడనున్నారన్న వార్త వినగానే సినిమాపై అభిమానుల్లో ఆసక్తి రెట్టింపయ్యింది. సినిమా విడుదల తేదీని అతిత్వరలోనే నిర్మాతలు ప్రకటించనున్నారట. అటు హ్యాట్రిక్ హిట్స్ తర్వాత వస్తున్న బాలకృష్ణ సినిమా, ఇటు బ్లాక్‌బాస్టర్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత వస్తున్న బాబీ సినిమా.. ఇదే కావడంతో సినిమాపై అంచనాలు ఆకాశంలో ఉన్నాయి.

# అనంతపురం అమ్మాయి ప్రేమకథ



అనంతపురం అమ్మాయి సుమయా రెడ్డి చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి నిర్మాతగా, కథారచయిత్రిగా, హీరోయిన్‌గా 'డియర్ ఉమ' చిత్రంతో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. సాయి రాజేశ్ మహదేవ్ ఈ సినిమాకు దర్శకుడు. సుమయా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం సినిమా నుంచి స్పెషల్ పోస్టర్, 'నీవెవ్వరో' పాట విడుదల చేశారు. మెలోడీ ట్యూన్‌తో ఈ పాట ఆకట్టుకుంటోంది. నిర్మాతగా తనకు ఇదే తొలి సినిమా అయినా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీస్థాయిలో ఈ ప్రేమకథను నిర్మించారు సుమయా రెడ్డి. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. త్వరలో విడుదల తేదీ ప్రకటించనున్నారు.